# భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలి



16లో...


# కరీంనగర్ వార్త

సోమవారం 5, డిసెంబర్ 2022 | 16 పేజీలు





# జిల్లాలో అభివృద్ధికి అడుగులు

**49.20 కోట్లు వ్యయంతోనిర్మాణం**

**సకల హంగులు... అధునాతన సౌకర్యాలు**

**జిల్లాలో మెడికల్ కాలేజి ఏర్పాటుతో రోగులకు అందుబాటులో వైద్యం**

**జిల్లా ఏర్పాటుతోనే ఈ ప్రాంతంలో మారుతున్న రూపురేఖలు**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా ఏర్పాటుతో జిల్లాలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ నిర్మాణం, మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడంతో జిల్లాలో అభివృద్ధికి అడుగులు పడుతున్నాయని చెప్పవచ్చు. జిల్లా కేంద్రంలోని కరీంనగర్ రోడ్డులో గల ధరూర్ క్యాంపులో సకల సౌకర్యాలతో విశాలమైన గదులు, ఆధునిక హంగులు, చుట్టూ అందమైన హరితవనం, నందనవనాన్ని తలపించేలా అందరికీ అందుబాటులో ఉండేలా నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ కాంప్లెక్స్) సిద్ధం అయ్యింది. ఈ భవనాన్ని 7 తేదిన సిఎం కేసీఆర్ లాంఛనంగా ప్రారంభించనున్నారు.

2లో..

## నేడు సెస్ ఎన్నికల

# రిజర్వేషన్ ప్రకటన



2లో..

- ఓటరు తుది జాబితా విడుదల
- ఈ నెల 13 నుంచి 15 వరకు నామినేషన్ల స్వీకరణ
- 16న నామినేషన్ల పరిశీలన.. 17 నామినేషన్ల ఉపసంహారణ
- డిసెంబర్ 24న ఎన్నికలు...26న ఓట్ల లెక్కింపు
- అభ్యర్థుల అన్వేషణలో రాజకీయ పార్టీలు
- పోటీ చేయడానికి అగ్రనేతలను కలుస్తున్న నేతలు
- జిల్లాలో ప్రోటోకాల్, పలుకుబడి ఉన్న పదవులు

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త: సిరిసిల్ల విద్యుత్ సహకార సరఫరా సంఘం (సెస్) ఎన్నికలకు అన్ని పార్టీలు అభ్యర్థుల ఎంపికలో మునిగిపోయాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సెస్ విద్యుత్ వెలుగులు అందిస్తూ వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందిస్తోంది. జిల్లాలోని ఈ సహకార సంస్థకు ఎన్నికయ్యే చైర్మన్, డైరెక్టర్‌లకు ప్రోటోకాల్‌తో పాటు గౌరవం, పలుకుబడి ఉండడంతో అన్ని పార్టీల నుంచి అభ్యర్థులు డైరెక్టర్‌లుగా పోటీ చేయడానికి ముందుకు వస్తున్నారు.

# పాత పనులు పాతరేనా?

2వ పేజీలో...



- నిలిచిపోయిన రూ.50కోట్ల పనులు - శిథిలావస్థలో ప్రారంభమైన పనులు
- రామగుండం బల్దియాలో అంతా విచిత్రం

గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండంలో పాతది బర్ల మడుగు, కొత్తది గొర్ల మడుగు అన్న చందంగా ఉంది. ఎందుకంటే తాజాగా తయారుగా ఉన్న దాన్ని తింటే సుఖంగా ఉంటుందని నాయకులు ఆరటపడుతున్నారు.

## దరఖాస్తులకు ఆన్‌లైన్ మోక్షం

# ఎప్పుడో?



- జిల్లా వ్యాప్తంగా బీడీ ఫించన్‌కు భారీగా వచ్చిన దరఖాస్తులు
- మూడు నెలలుగా పంచాయతీల్లోనే మూలుగుతున్న వైనం

సిరిసిల్ల, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం బీడీ కార్మికులకు పీఎఫ్ కట్ ఆఫ్ తేదీ 2014 ఫిబ్రవరి 28న తీసివేయడంతో 2014 తర్వాత పిఎఫ్ కార్డులు వచ్చిన లబ్దిదారులు జీవనభృతి కోసం ప్రభుత్వ కార్యాలయంలో పోటీపడి మరి దరఖాస్తు చేసుకున్నారు.



2వ పేజీలో...

# నేడు సెస్ ఎన్నికల రిజర్వేషన్ ప్రకటన

మొదటి పేజీ తరువాయి...

సెస్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతోనే జిల్లాలో సెస్ రాజకీయ సందడి మొదలైంది. ఈ నెల 5న సోమవారం ఎన్నికల అధికారి ఎన్నికల నోటీస్‌ను జారీ చేయనున్నారు. అలాగే జిల్లాలోని విద్యుత్ వినియోగదారుల ఓటరు తుది జాబితాను కూడ విడుదల చేస్తున్నారు. సెస్ చరిత్రలో మొదటి సారిగా ఎన్నికల్లో రిజర్వేషన్‌లు అమలు చేస్తున్నారు. డైరెక్టర్‌ల స్థానాల రిజర్వేషన్‌లను కూడ ఎన్నికల అధికారి ప్రకటించనుండడంతో పోటీలో ఉన్న అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొంది. ఒకవేళ తమకు అవకాశం దక్కకుంటే వారి సతీమణీలను కూడ రంగంలోకి దించేందుకు సిద్దమవుతున్నారు. డిసెంబర్ ఈ నెల 13 నుంచి 15 వరకు నామినేషన్ల స్వీకరణ, 16న నామినేషన్ల పరిశీలన కార్యక్రమం నిర్వహిస్తారు. 17న నామినేషన్ల ఉపసంహరణతో పాటు గుర్తుల కేటాయింపు ఉంటుంది. ఈ నెల 24న ఎన్నికలను నిర్వహించనున్నారు. ఎన్నికలు జరిగిన తరువాత 26న ఓట్ల లెక్కింపు 27న చైర్మన్‌ను ఎన్నికైన డైరెక్టర్‌లు ఎంపిక చేస్తారు. ప్రధానంగా అధికార టిఆర్ఎస్ పార్టీ నుంచి అధిక మంది నాయకులు డైరెక్టర్‌లుగా పోటీ చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. మంత్రి కెటిఆర్ నిర్ణయం మేరకే అభ్యర్థుల ఎంపిక జరుగనుంది. కాంగ్రెస్ పార్టీ కూడ సహకార ఎన్నికలకు సిద్దమైంది. ఇప్పటికే మాజీ ఎంపి పొన్నం ప్రబాకర్ ఆద్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించి టిఆర్ఎస్ పార్టీ దూకుడును తగ్గించాలనే వ్యూహంలో ఉన్నారు. అలాగే ఈ సారి బిఎస్పీ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అందరి కంటే ముందు జిల్లాలో బిఎస్పీ కార్యకర్తల సమావేశం నిర్వహించి జిల్లాలో సెస్ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను నిలబెడుతుందని ప్రకటించారు. ఈ సారి సెస్ ఎన్నికల్లో బిఎస్పీ గట్టి పోటీ ఇస్తుందని తెలిపారు. బిజెపి పార్టీ మాత్రం ఇంకా సెస్ ఎన్నికలపై పోకస్ పెట్టినట్లు కనిపించడం లేదు. ఎన్నికల రిజర్వేషన్‌ల ప్రకటన తరువాత బిజెపి కూడ అధికార టిఆర్ఎస్‌కు గట్టి పోటీ ఇచ్చి అభ్యర్థులను గెలిపించుకోవాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలుస్తోంది. సెస్ ఎన్నికల నోటీస్ విడుదల కానుండడంతో అన్ని పార్టీల నేతలు డైరెక్టర్‌గా పోటీకి అవకాశం కోసం అగ్ర నేతలను సంప్రదిస్తున్నారు. జిల్లాలో 15 డైరెక్టర్ పదవులకు ఎన్నికలు జరుగనుండడంతో పోటీ రసవత్తరంగా జరుగనుంది. అధికార టిఆర్ఎస్ తిరిగి సెస్‌పై జెండా ఎగురవేయాలనే లక్ష్యంగా ముందుకుసాగుతుండగా బిజెపి, కాంగ్రెస్, బిఎస్పీ పార్టీలు సైతం ఈ ఎన్నికల్లో ఎలాగైన సత్తా చాటాలని ప్రయత్నాలు చేస్తున్నాయి. దీంతో జిల్లాలో సహకార ఎన్నికల రాజకీయం వేడెక్కుతోంది. జిల్లాలో సెస్ సంస్థకు వందలాది కోట్ల ఆస్తులు ఉండగా చైర్మన్, డైరెక్టర్‌ల పదవులకు ప్రోటోకాల్, పలుకుబడి ఉండడంతో ఎన్నికలు ప్రాదాన్యతను సంతరించుకుంటున్నాయి. పార్టీ రహితంగా ఎన్నికలు జరుగుతున్నప్పటికి ఆయా పార్టీల కండువాలు కప్పుకుని నేతలు ప్రచారం నిర్వహిస్తుంటారు.

## జిల్లాలో అభివృద్ధికి అడుగులు

మొదటి పేజీ తరువాయి...

**20 ఎకరాల్లో ఐడిఓసి...:** జగిత్యాల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం భవనం నిర్మించాలని ప్రభుత్వం 2017లో నిర్ణయించింది. ఎస్సారెస్పీ ఆబాది స్థలం 20 ఎకరాల్లో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నిర్మాణానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 49.20 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ మేరకు హైదరాబాద్‌కు చెందిన నవతేజ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కలెక్టరేట్ నిర్మాణానికి నవంబర్‌లో శ్రీకారం చుట్టింది. 8 ఎకరాల్లో కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి క్యాంపు కార్యాలయాలను నిర్మించింది. వీటిని 6 వేల చదరపు అడుగుల్లో జిల్లా కలెక్టర్‌కార్యాలయం, 2877 చదరపు అడుగులలో అదనపు కలెక్టర్ క్యాంపు కార్యాలయం, 2130 చదరపు అడుగులలో జిల్లా రెవెన్యూ అధికారి క్యాంపు కార్యాలయాన్ని నిర్మించింది. ఇక జీప్లస్-2 పద్ధతిలో 19,300ల చదరపు అడుగుల విస్తీర్ణంలో జిల్లా స్థాయి అధికారుల గృహ సముదాయాలను నిర్మించింది. కలెక్టర్, అదనపు కలెక్టర్, రెవెన్యూ అధికారుల క్యాంపు కార్యాలయాలను ఇప్పటికే నిర్మించడంతోపాటు ప్రభుత్వానికి అప్పగించింది. ప్రస్తుతం కలెక్టర్, అదనపు కలెక్టర్లు ఆయా క్యాంపు కార్యాలయాల నుంచే విధులను నిర్వర్తిస్తున్నారు.

**సకల హంగులు....:** ఐడిఓసి లో 32 శాఖలకు గదులను నిర్మించారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ల కోసం మూడు పెద్ద ఛాంబర్లను, విజిటర్స్ వెయింటింగ్ హాల్‌తో పాటు, ఇంటిగ్రేటెడ్ మీటింగ్ హాల్‌ను నిర్మించారు. మూడు మినీ మీటింగ్ హాల్స్‌ను తీర్చిదిద్దారు. కలెక్టర్, ఇద్దరు అదనపు కలెక్టర్‌లు, పరిపాలన అధికారి చాంబర్లను కేస్ట్ సీలింగ్ (సెంట్రల్ ఏసి) చేశారు. సమీకృత సమావేశ మందిరాన్ని సైతం సెంట్రల్ ఏసిగా మార్చారు. జీ ప్లస్-2 పద్ధతిన నిర్మించిన కలెక్టరేట్‌లో అంతర్గత రోడ్ల నిర్మాణం పూర్తి చేశారు. కలెక్టరేట్ పైభాగంలోకి చేరుకునేందుకు రెండు, లిఫ్టలను ఏర్పాటు చేశారు. విధ్యుత్ సౌకర్యం కోసం 315 కేవి సామర్థ్యం కలిగిన రెండు విధ్యుత్ సబ్ స్టేషన్లను నిర్మించారు. 160 కేవి సామర్థ్యం కలిగిన జనరేటర్‌ను అమర్చారు. సమీకృత కార్యాలయం చుట్టూ ప్రహరీ నిర్మించారు. మొత్తానికి నూతన హంగులతో



అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలు ఒకే చోట ఉండేలా నిర్మాణామైన ఐడిఓసి భవనం జగిత్యాల కీర్తి కిరీటంలో మరో కలికితురాయిగా జగిత్యాల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నిలువనుందని పలువురు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

**వైద్య కళాశాల ఏర్పాటుతో రోగులకు అందుబాటులో వైద్యం..**

రూ.119 కోట్లతో నిర్మించనున్న వైద్య కళాశాల....: జగిత్యాల జిల్లా కేంద్రంలో 119 కోట్ల 27.08 ఎకరాల్లో మెడికల్ కళాశాల స్థాపన జరుగుతుంది. వీటిలో 1.87 ఎకరాలలో మెడికల్ కళాశాల, 0.61 ఎకరాలలో విద్యార్థినిల క్యాంపస్, 0.61 ఎకరాల్లో విద్యార్థుల క్యాంపస్, 3.80 ఎకరాలలో ఆసుపత్రి ఉన్నాయి. 150 మంది విద్యార్థులతో కూడిన మొదటి బ్యాచ్ ఎంబిబిఎస్ తరగతులు ఈ సంవత్సరం నవంబర్ 15 నుంచి ప్రారంభమయ్యాయి. ఈనెల జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నూతన మెడికల్ కళాశాల భవనంను భూమిపూజ చేయనున్నారు. జగిత్యాల జిల్లా ఏర్పాటు చేయడంతోనే జగిత్యాల జిల్లా నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఏర్పాటుతో పాటు వైద్య కళాశాల ఏర్పాటుతో జిల్లా ప్రజలకు తమ తమ ప్రభుత్వ పనుల నిమిత్తం కలెక్టర్ కార్యాలయంలో 32 శాఖలు ఉండడంతో పనులు ఒకే కాడ పూర్తి చేసుకొని అవకాశం ఎంతగానో ఉంది. అలాగే వైద్య కళాశాల నిర్మాణంతో వైద్య విద్య అభ్యసించే విద్యార్థులకు, జిల్లా ప్రజలతో పాటు ఇతర ప్రాంతాల నుండి వచ్చిన రోగులను వైద్య సౌకర్యం అందించడానికి ఎంతో వీలవుతుంది. అందులో భాగంగానే జిల్లా ఏర్పడుడుతోనే జిల్లా నూతన ప్రభుత్వ కార్యాలయాలు, నిర్మాణంతో ఈ ప్రాంతం అభివృద్ధికి అడుగులు వేస్తున్నాయని జిల్లాలోని పలువురు పేర్కొంటున్నారు.

## దరఖాస్తులకు ఆన్‌లైన్ మోక్షం ఎప్పుడు?

మొదటి పేజీ తరువాయి...

దరఖాస్తులు చేసుకున్న వారికి కనీసం రిసిప్టులు కూడా ఇవ్వకపోవడంతో అప్లికేషన్లు ఉన్నాయో...! పోయాయో...! తెలియని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రస్తావన లేకపోవడంతో దరఖాస్తుదారుల్లో కొంత అయోమయం నెలకొంది. బీడీ కార్మికులకు జీవన భృతి పొందడానికి అడ్డుగా ఉన్న పీఎఫ్ కట్ ఆఫ్ తేదీని రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ మొదటి వారంలో ఎత్తివేసిన విషయం తెలిసిందే. దీంతో చాలా కాలంగా ఎదురుచూస్తున్న బీడీ కార్మికులు హడావుడిగా దరఖాస్తులు చేసుకున్నారు. కార్యాలయాల్లో దరఖాస్తు ఫారాలు కుప్పలు కుప్పలుగా పేరుకుపోయాయి. అధికారులు మాత్రం దరఖాస్తులను ఆన్లైన్ చేయకపోవడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. మీసేవల చుట్టు ప్రదక్షిణలు చేస్తున్న బీడీ కార్మికులు, కార్మికులు జీవనభృతి



కోసం దరఖాస్తు చేసుకోవడానికి కావలసిన అన్ని ధృవపత్రాల కోసం మీసేవా సెంటర్ల చుట్టూ బారులు తీరి మరి పని పూర్తి చేసుకున్నారు. ఆధార్, ఓటరు గుర్తింపు కార్డు, పిఎఫ్, మొబైల్ నెంబర్ అవసరం ఉండడంతో దానిలో వివరాలు సరిగ్గా ఉండకపోవడంతో పిఎఫ్ స్టేట్మెంట్లు రాలేదు. దీంతో ఇదే అదనుగా భావించి ప్రైవేటు ఇంటర్నెట్ సెంటర్ నిర్వాహకులు కార్మికులను అదనపు డబ్బులతో దోచుకున్నారు. ప్రతి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు పూర్తి బాధ్యత వహించి వారు ఇచ్చిన దరఖాస్తు ఫారాలను స్వీకరించారు. ఒక్కో గ్రామపంచాయతీలో 20 నుంచి 50 వరకు దరఖాస్తులు వచ్చాయి. ఈ లెక్కన రాజన్న సిరిసిల్ల జిల్లా 12 మండలాలు రెండు మున్సిపాలిటీలు వ్యాప్తంగా వేలల్లో దరఖాస్తుల వచ్చి ఉండవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. తీసుకున్న దరఖాస్తులను మండలాల కేంద్రమైన ఎంపిడివో కార్యాలయాలకు తరలించారు. ప్రతిఒక్క గ్రామంలో వందల మంది దరఖాస్తులు చేసుకోవడంతో వాటి స్వీకరణకు కార్యదర్శుళు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుతం దరఖాస్తు ఫారాలు మండల ఎంపిడివో కార్యాలయంలో పేరుకు పోయాయి. మూడు నెలలు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటికీ ఆన్‌లైన్ సైట్‌ను ప్రారంభించకపోవడంతో దరఖాసు_లు మూలనపడి మూలుగుతూ ఉన్నాయి. బీడీ కార్మికుల ఫించన్ వస్తుందేమో అని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రతిరోజు పనులు వదిలేసి తిరుగుతున్నారు. అయినప్పటికీ ప్రభుత్వ ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు ఇంకా రాలేవని అవి వచ్చేంతవరకు దరఖాస్తులు ఆన్‌లైన్‌లో పొందుపరచడం కుదరదని అధికారులు తేల్చి చెప్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి దరఖాస్తులు ఆన్‌లైన్ చేసేలా చర్యలు చేపట్టాలని దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు కోరుతున్నారు.

## అంగరంగ వైభవంగా గీతా జయంతి వేడుకలు

**జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :** స్థానిక గంజ్‌రోడ్‌లోని ప్రముఖ అధ్యాత్మిక కేంద్రం గీతాభవన్లో గీతా జయంతి, గీతా సత్సంగ్ 28వ వార్సికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం సత్సంగం అనంతరం గాయత్రి పరివార్ ఆధ్వర్యంలో ఏక కుండాత్మక యజ్ఞం ఒక వైపు జరుగుతుంటే, మరోవైపు మాతలు భక్తులచే సామూహిక శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణం, సంపూర్ణ భగవద్గీత, 18 అధ్యాయాలు పారాయణం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ, జ్యోతిష్య, వాస్తు, పౌరానిక వేద పండితులు మాన్‌నంబి వేణుగోపాల చార్య కౌశిక, నేతృత్వం వహించి కార్యక్రమం ప్రారంభించారు. వేణు గోపాలచార్య కౌశిక, భగవద్గీత పఠనం వల్ల మనోధైర్యం పెరుగుతోందని, జీవన వికాసానికి ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. ఈనాటి కార్యక్రమంలో గీతా సత్సంగ్ కార్యదర్శి పాంపట్టి రవీంధర్, కోటగిరి చంద్రశేఖర్, జిడిగే రాము, సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం, ఎన్నాకుల ప్రభాకర్, ఎర్ర సత్తయ్య, కోటగిరి అశోక్, గుడికందుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## పాత పనులు పాతరేనా?

మొదటి పేజీ తరువాయి...

ఇక్కడి నాయకులు అనుసరిస్తున్న విధానం వల్ల సంస్థకు చెందిన కోట్లాది రూపాయలు దుర్వినియోగం అవుతున్నాయి. రామగుండం బల్దియాలో ఇంతకు ముందు ఉన్న నాయకత్వం కొన్ని పథకాల ద్వారా కొన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. పట్టణ ప్రజల అవసరాలను గుర్తించి భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికను రూపొందించారు. అప్పుడు ఉన్న ఆర్థిక వనరుల ద్వారా వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు.

**50కోట్లతో పనులు ప్రారంభం...:** రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఇప్పటికే దాదాపు 50 కోట్ల రూపాయల వ్యయంతో కట్టడాలు ప్రారంభించారు. గత పాలక వర్గం హయాంలో ప్రారంభమైన ఈ పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. ఈ 50 కోట్ల రూపాయల అంఛనాలతో ప్రారంభమైన పనులు పూర్తి అయితే పట్టణంలో అనేక అభివృద్ధి కనిపిస్తుంది. దానికి తోడు ప్రజలకు విస్తృతంగా సౌకర్యాలు కలిగేవి. ఇందులో 8 కోట్ల రూపాయల అంఛనాలతో విఠల్‌నగర్ ఏరియాలోని సింగరేణి సిక్ ఆసుపత్రి పక్కన ఖాళీగా ఉన్న సింగరేణి స్థలంలో ఒక చేపల మార్కెట్, హోల్ సేల్‌తోపాటు రిటైల్ షాపుల నిర్మాణం, ఆ కాంప్లెక్స్‌లోనే ఒక సామూహిక కమ్యూనిటీ హాల్, ఒక ఆడిటోరియం నిర్మించాలని, ఈ చేపల మార్కెట్‌గా తీర్చిదిద్ది ఇటు తూర్పు సరిహద్దుల నుంచి వచ్చే చేపలు ఇక్కడి నుంచి మహారాష్ట్ర లాంటి నగరాలకు సరఫరా చేయడానికి ఒక ప్రణాళికను రూపొందించారు. అలాగే ఈ మార్కెట్‌లో చేపలతోపాటు మటన్, చికెన్, కూరగాయల మార్కెట్ నిర్వహించాలని నిర్ణయించారు. అప్పటి ఎమ్మెల్యే సోమారపు స త్యనారాయణ, నగర మేయర్ కొంకటి లక్ష్మినారాయణ, ఇతర ప్రముఖులు చర్చించి ఈ పథకాన్ని ఏర్పాటు చేశారు. 8 కోట్ల రూపాయల వ్యయంతో ప్రారంభమైన ఈ సముదాయం పూర్తి కావడానికి దాదాపు 13 కోట్ల రూపాయల వరకు ఖర్చు అవుతుందని కూడా అంఛనాలు వేశారు. ఇన్ని అంఛనాలతో ప్రారంభమైన సముదాయం పునాదాలు లేచి గోడల వరకు వచ్చి నిర్మాణం పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. అలాగే గోదావరిఖని అంగడి బజారు బడి (జిల్లా పరిషత్ పాఠశాల) గ్రౌండ్‌లో 4 కోట్ల రూపాయల వ్యయంతో మల్టీపర్పస్ ఆడిటోరియం నిర్మించాలని, ఇది కళాకారులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని ఊహించారు. అలాగే రాజేష్ థియేటర్ నుంచి ఫైవ్ ఇంక్లయిన్ మోరి వరకు 3.50 కోట్ల వ్యయంతో ఉన్న అయిదు జంక్షన్లను అందంగా ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన అక్కడే నిలిచింది. మున్సిపల్ ఆధ్వర్యంలో అయిదు కమ్యూనిటీ హాల్‌లను 5.50 కోట్లతో నిర్మించాలని ప్రతిపాదించబడింది. అలాగే రామగుండం, ఎఫ్‌సిఐ, యైటింక్లయిన్‌కాలనీ, గోదావరిఖనిలో శనివారం అంగడి (ఆర్‌సిఓఎ) క్లబ్ ప్రాంతంలో 4 కోట్ల రూపాయల వ్యయంతో వీక్లీ మార్కెట్‌లను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు ఉన్నాయి. ఒక కోటిన్నర రూపాయల వ్యయంతో పవర్‌హౌస్ కాలనీ, విఠల్‌నగర్ ఏరియాలో కూరగాయల మార్కెట్లు అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. 2 కోట్ల రూపాయల వ్యయంతో పుట్ పాత్, జంక్షన్‌లు, నగరం అంతా 18 జంక్షన్లు అభివృద్ధి చేయడం, 2 కోట్ల రూపాయల వ్యయంతో హిందూ, ముస్లిం, క్రిస్టియన్‌ల శ్మశాన వాటికలు ప్రజలందరికీ అ ందుబాటులో ఉండే విధంగా నిర్మాణం చేయడం, 8 కోట్ల రూపాయల వ్యయంతో పాత మున్సిపల్ కార్యాలయం స్థానంలో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు పనులు కూడా ప్రారంభించారు. ఈ టెండర్ కూడా (తెలంగాణ స్టేట్ ఎడ్యూకేషన్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టిఎస్ఈడబ్ల్యూఐడిసి) తో అనుసధానం చేసి ఈ ప్రాంతంలో ఒక కమర్షియల్ కాంప్లెక్స్ అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. అలాగే 3 కోట్ల రూపాయల వ్యయంతోఒక ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ ఫూల్‌ను ప్రభుత్వ ఆసుపత్రి ముందుగా ఉన్న ప్రభుత్వ స్థలంలో నిర్మించాలని నిర్ణయించారు. గోదావరిఖని నది ఒడ్డున పవర్ హౌస్ కాలనీ సమీపంలో 2 వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు నిర్మించి మురుగునీటిని శుద్ధి చేసిన తరువాత గోదావరి నదిలో వదిలి వేయాలనే అద్భుతమైన ప్రణాళికను సిద్ధం చేశారు. ఈ పారిశ్రామిక ప్రాంతంలో పశువుల ఆసుపత్రి (వెటర్నరీ)ని, అగ్నిమాపక కేంద్రం సమీపంలో నిర్మాణం చేపట్టాలని కూడా ఆలోచనలు చేశారు. మరో 2 కోట్ల రూపాయల వ్యయంతో సిటిజన్స్ క్లబ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వీటితోపాటు ఒక కోటిన్నర రూపాయల వ్యయంతో కార్పొరేషన్ పరిధిలో 10 ఏరియాలలో పది స్వశక్తి కౌంటర్‌లను పది కౌంటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వీటితోపాటు మరిన్ని ఉపయోగకరమైన నిర్మాణాలు నిర్మించాలని ప్రణాళికలు రూపొందించారు. పాత పాలక వర్గం చర్చించి ప్రజలకు అవసరమైన అనేక నూతన కట్టడాలకు నిర్మాణం పనులు కూడా ప్రారంభించారు. ఇందు కోసం పలు ప్రాంతాలలో ప్రారంభమైన పనులు కొంత వరకు పనులు నడిచాయి. ఇందులో కాంట్రాక్టర్ ఉత్సాహంతో పెట్టిన పెట్టుబడులతో నిర్మాణం జరిగిన పనులు మధ్యలోనే హఠాత్తుగా ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి.

# ఎమ్మెల్సీ కవితను పార్టీ నుండి సస్పెండ్ చేయాలి



చొప్పదండి ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కూతురైన ఎమ్మెల్సీ కవితను రాష్ట్రముఖ్యమంత్రి సస్పెండ్ చేయాలని బారతీయ జనతాపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం 1200 మంది ఆత్మబలిదానం చేసుకుంటే వచ్చినటువంటి తెలంగాణాను ఈ రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం పరిపాలిస్తుందని అత్యున్నత పదవిలో ఉన్న ఎమ్మెల్సీ కవిత ప్రజల సమస్యలు పరిష్కారించాలే తప్పా సొంత స్వలాభం కోసండిల్లిలో లిక్కర్‌స్కాం దందా చేస్తూ తెలంగాణ ప్రజల ఆత్మాభిమానాన్ని డిల్లిలో తాకట్టు పెట్టినటువంటి కవితను వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి కలగజేసుకుని సస్పెండ్ చేయాలని అన్నారు. గతంలో పదవి నుండి తొలగించిన తెలంగాన రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకు ఒక న్యాయం కవితకి ఒక న్యాయమా? ఈ తీరులోనే అర్థం ఆవుతుందని అన్నారు. ఇది ఇలాగే కొనసాగితే రాష్ట్ర ప్రజల గౌరవాన్ని డిల్లీలో తాకట్టు పెట్టే రోజు వస్తుందని వెంటనే పార్టీ నుండి తొలగించాలని లేనిచో రాష్ట్ర ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని రాబోయే కాలంలో అధికార పార్టీకి ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

## ప్రైవేటు పాఠశాలలపై
# విద్యాశాఖ నిర్లక్ష్యం
### - జిల్లా స్థాయి సైన్స్‌ఫేర్‌కు అందని సమాచారం

చొప్పదండి ప్రభాతవార్త:
మండలపరిధిలోని రుక్మాపూర్ సైనిక్ పాఠశాలలో ఈనెల 3 నుండి 5 వరకు జిల్లాస్థాయి సైన్స్ ఫేర్ నిర్వహించేందుకు సైనిక్‌పాఠశాలలో ఏర్పాట్లను పూర్తి చేయగా, శనివారం రోజు నుండి సైన్స్ ఫేర్ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో జిల్లాస్థాయిలో నిర్వహించిన ఈ సైన్స్ ఫేర్‌కు నరపభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలకు విద్యాశాఖ నుండి ఎలాంటిసమాచారం లేదనిపలువురు ట్రస్మా నాయకులు కరస్పాండెంట్లు ఆరోపిస్తున్నారు. జిల్లాలో ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల 55% మంది విద్యార్థులు విద్యానభ్యసిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలలకు సమాచారం లేకపోవడంతో తమవిద్యార్థులు విజ్ఞాన పరంగా నష్టపోవల్సి వస్తుందని పలువురు కరస్పాండెంట్లు ఆవేదన చెందుతున్నారు. కొందరి కరస్పాండెంట్లకు విద్యాశాఖ నుండి కొందరు అధికారులు ఫోన్ చేసి తమ పిల్లలు పాల్గోనలేదని అడుగగా తమకు సమాచారంలేదని తెలిపినట్లు విశ్వసనీయ సమాచారం. విద్యాశాఖ ప్రైవేటు పాఠశాలలను చిన్న చూడడం సరికాదని అధికారులు డబ్బుతో కూడుకున్నటువంటి కార్యక్రమాలైతే తమ విద్యా సంస్థల్ని సంప్రదిస్తున్నారని కొందరు కరస్పాండెంట్లు తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలను ఒకే విధంగా చూడాలని అన్నారు. రుక్మాపూర్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫేర్‌కు సమాచారం అందించాలేదని పలువురు కరస్పాండెంట్లు తెలిపారు. మరోసారి ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా జాగ్రత్తలుతీసుకోవాలని పలువురు కరస్పాండెంట్ నాయకులు అధికారులను కోరుకున్నారు.

# ఈనాటి పిల్లలే రేపటి వక్తలు
### -జిల్లా విద్యాశాఖాధికారి జనార్ధన్‌రావు

చొప్పదండి ప్రభాతవార్త:



జవహర్‌లాల్ నెహ్రూ సైన్సు గణిత పర్యావరణ ప్రదర్శనలో భాగంగా ఆదివారం మద్యాహ్నం పిల్లలకు సుస్థిర భవిష్యత్తు కొరకు విజ్ఞాన శాస్త్ర ఆవిష్కరణలు అనే అంశంపై సైన్స్ సెమినార్ నిర్వహించారు. దీనిలో పాల్గోని జిల్లా విద్యాశాఖాధికారి జనార్ధన్‌రావు మాట్లాడుతూ ఈనాటి పిల్లలే రేపటివక్తలు అని అన్నారు. విజ్ఞానం వ్యక్తిలోంచి వెలికితీసే మాద్యమం ఒక సేమినారు అని పేర్కొన్నారు. పిల్లలందరూ సైన్సు పండగలో ఉత్సంగా పాల్గోనేందుకు ఇలాంటివి ఎన్నో దోహద పడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార అంబటి రజిత, మండల విద్యాధికారులు ఎ. వేణు, ఎంమదుసుధనాచారి, శ్రీనివాస్ రెడ్డి, అకాడమిక్ కో ఆర్డినేటర్ కె.ఎస్. అనంతచార్య, అరుణ్, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు దాదాపు 50 మంది తదితరులు పాల్గోన్నారు.

## విలేకరులను దూషించిన
# సర్పంచ్‌పై కేసు నమోదు

రామడుగు ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రిడిటేషన్ సౌకర్యం కలిగిన జర్నలిస్టులకు అందిస్తున్న ఇండ్లస్థలాల పంపిణి కార్యక్రమంలో విలేకరులను దుర్భాషాలాడిన దేశరాజ్‌పల్లి సర్పంచ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అంజయ్య పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాలు మేరకు గత నెల 28న దేశారాజుపల్లి శివారులోని రైతు వేదిక సమీపంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాన్ని అందిస్తూ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ భూమి పూజ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా గత నెల 28న ఉదయం ప్రెస్‌క్లబ్ ఆద్వర్యంలో పలువురు విలేకరులు సర్పంచ్ కొల రమేష్ నివాసానికి వెళ్ళి భూమి పూజ కు రావాలని ఆహ్వానించగా విలేకరులకు దేశారాజుపల్లిగ్రామంలో భూమి ఇచ్చేది లేదంటూ దుర్భాషలాడాడు. దీంతో విలేకరులు సంబందిత స్థలాన్ని చదును చేసేందుకు వెళ్లగా అక్కడికి వచ్చిన సర్పంచ్‌రమేష్ ఇష్టానుసారంగా బూతులు తిడుతూ బెదిరిస్తూ భయాభ్రాంతులకు గురి చేశాడు. జరిగిన సంఘటనై స్థానిక విలేకరులు పోలీస్‌స్టెషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై అంజయ్య అదివారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మోడి ది పేదల ప్రభుత్వం
### - బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు
### సింగిరెడ్డి కృష్ణారెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:



నరేంద్రమోడి నాయకత్వంలోనే బిజేపి ప్రభుత్వం పేదల కోసం పని చేసే నిజమైన పేదల ప్రభుత్వామని బిజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఎంపిటిసిల ఫోరం అద్యక్షులు సింగిరెడ్డిక్రిష్ణారెడ్డి అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని చాకుంట గ్రామంలో బిజేపి నాయకుడు పెద్ది వీరేశం ఆద్వర్యంలో జరిగిన గ్యాస్ సిలెండర్ల పంపిణి కార్యక్రమానికి బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్లాపూర్ ఎంపిటిసి బత్తుల లక్ష్మినారాయణ తో కలిసి హజరై చాకుంట గ్రామస్తులకు ఉచిత ఉజ్వల గ్యాస్ సిలెండర్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి ఇప్పటికి తమ కుటుంబ సభ్యుల పేర్లపై గ్యాస్‌లేని వారు తమ సమీప గ్యాస్‌డీలర్‌ను సంప్రదించి గ్యాస్ కనెక్షన్ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువమోర్చా మండల అద్యక్షులు మొగిలి మహేష్, ఎడ్ల సురేష్, ముద్దం చందు, గుంటి శ్రీను, సాయిల్ల కొమురెల్లి, గాండ్ల వేణు, గోపాల్, ఉజ్వల పథకం లబ్దిదారులు పాల్గోన్నారు.

# వివాహా మహోత్సవానికి హాజరైన
# పొనుగంటి శ్రీనివాసరావు

వెల్గటూర్, ప్రభాతవార్త :
జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ రాందేని రామ-కోటయ్య కూతురు వివాహా మహోత్సవానికి వెల్గటూర్ మాజీ ఎంపిపి, తెరాస రాష్ట్ర నాయకులు పొనుగంటి శ్రీనివాసరావు ఆదివారం హాజరైనారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్, సింహాచలం జగన్, బి. రామస్వామి, జూపాక



కుమార్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నక్క లక్ష్మణ్‌యాదవ్, గాజుల సతీష్, ఎలుక రాజు, పడిదాం వెంకటేష్, రాపాక మహేందర్ తదితరులు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు



## గుడుంబాను పట్టుకున్న
# ఎక్సైజ్ శాఖ సిబ్బంది

రామగిరి, డిసెంబర్04, ప్రభాతవార్త



మండలంలోని బేగంపేట్ గ్రామం నుంచి రామయ్యపల్లి, రాజా పూర్ గ్రామాలకు గుడుంబాను స్కూటీపై రవాణా చేస్తున్న మహిళ వ్యక్తిని గుర్తించి 15లీటర్ల గుడుంబాను పట్టు కోవడం జరిగిందని మంథని ఎక్సైజ్ సీఐ గురవయ్య ఆదివారం తెలిపారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని బేగంపేట్ గ్రామం నుంచి రామయ్యపల్లి, రాజాపూర్ తదితర గ్రామాలకు నిత్యం నాటుసారాయిని తరలిస్తున్నారని వచ్చిన సమాచారంతో ఆదివారం ప్రత్యేక బృదం ఎస్సై సాయిరాం, సిబ్బంది సతీష్‌ల ఆధ్వర్యంలో రామయ్యపల్లి, రాజాపూర్ (బుధవారంపేట) మధ్యలో తనిఖీలు చేప్పట్టగా గుడుంబాను స్కూటీపై రవాణా చేస్తున్న మహిళ వాహనంను పక్కకు ఆపి పారిపోవడంతో వారు గమనించి 15లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా బుధవారంపేట్ గ్రామంకు చెందిన మహిళపై కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అదే విధంగా ఎవరైన చట్టవ్యతి నిషేధితమైనవి ఉత్పత్తి చేస్తే చట్టరీత్యా కేసులు నమోదు చేయడం జరుగుతుందని సీఐ హెచ్చారించారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి

రామగిరి, డిసెంబర్04, ప్రభాతవార్త




ప్రతి ఒక్కరు ఆరోగ్యాలకు సంబంధించిన జాగ్రత్తలు పాటించాలని సెంటీనరీకాలని లైన్స్‌క్లబ్ అధ్యక్షులు మూల్కురి శ్రీనివాస్ ఆదివారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే మండలంలోని పన్నూరు గ్రామంలోని పలువురు పేద ప్రజలకు సెంటీనరీకాలనీ లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా షుగర్ పరీక్షలను ప్రకృతి వైద్యాధికారి శరణ్య నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న కాలంకు అనుగుణంగా ఆరోగ్యంను కాపాడుకోవడంలో భాగంగా ప్రతి క్కరు జాగ్రత్తలను పాటించాలన్నారు. స్థానిక సర్పంచ్ అల్లం పద్మ, సమ్మయ్య, మురళి, శంకర్, సారయ్యలున్నారు.

# ఏఎల్‌పిలో పర్యటించిన ఐపిఎస్‌లు

రామగిరి, డిసెంబర్04, ప్రభాతవార్త



మండలంలోని అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజేక్టు (ఏఎల్‌పి)లో పెద్దపల్లి జిల్లా డిసిపి రూపేష్, కిరణ్ కరే ఐపిఎస్‌లు ఆదివారం పర్యటించారు. వివరాల్లోకి వేళ్ళితే మండలంలోని అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజేక్టు (ఏఎల్‌పి)లో పర్యటనకు వచ్చిన వారికి ప్రాజేక్టు అధికారి కొలిపాక నాగేశ్వర్ రావు వారికి పుష్పాగుచ్ఛమిచ్చి స్వాగింతిచారు. అనంతరం వారు గని వ్యూ పాయింట్ నుంచి పరిశీలించి రెండవ షిఫ్టులో గనిలోకి వెళ్ళారు. ఈ క్రమంలో బొగ్గు ఉత్పత్తిలో భాగంగా చేపడుతున్న వివిధ పనుల ప్రదేశాలను పరిశీలిచడంతో పాటు వివిధ కార్మికులతో మాట్లాడారని తెలిసింది. వీరి వేంట స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై కటికే రవిప్రసాద్, తదితరులున్నారు.

# సిఎం కెసిఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**తెరాస పార్టీ మండల అధ్యక్షులు పడాల జలేంధర్**



గొల్లపల్లి,ప్రభాతవార్త :
జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈనెల 7న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కలెక్టరేట్ భవనం ప్రారంభోత్సవం, భారీ బహిరంగ సభ ఉన్న నేపథ్యంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని గొల్లపల్లి మండల పట్టణ అధ్యక్షులు పడాల జలేందర్ అన్నారు. ఆదివారం గొల్లపల్లి టిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య భవన్‌లో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జలేంధర్ మాట్లాడుతూ జగిత్యాలకు డిసెంబర్ 7న సిఎం కెసిఆర్ రానున్న నేపథ్యంలో జగిత్యాలలో నిర్వహించే భారీ బహిరంగ సభకు గొల్లపల్లి మండలంలోని అన్ని గ్రామాల నుండి టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలన్నారు. నాయ కులు కార్యకర్తలు సిఎం సభకు భారీగా జన సమీకరణ చేయాలని సూచించారు. ఈ కార్య క్రమంలో వైస్ ఎంపిపి ఆవుల సత్యం, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొల్లం రమేష్, మాజీ ఎఎంసి అధ్యక్షులు ముస్కు లింగారెడ్డి, చాడ వెంక టరమణ ,కచ్చు కొమురయ్య, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**- ఇన్‌ఛార్జి ఎంఇఓ సంపత్ రావు**

ముత్తారం, ప్రభాతవార్త.
ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు సోమవారం మండల కేంద్రంలోని ఎంఆర్‌సి కార్యాలయంలో దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జి ఎంఇఓ సంపత్ రావుఒక ప్రకటనలో తెలిపారు కార్యక్రమానికి ఉదయం 10.30గంటలకు ఎంఆర్‌సి కార్యాలయంలో నిర్వహిస్తున్న దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమానికి దివ్యాంగ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## నేడు ప్రపంచ మృత్తిక దినోత్సవ వేడుకలు

**- ఎఓ చిందం శ్రీకాంత్**

ముత్తారం, ప్రభాతవార్త.
నేడు ప్రపంచ మృత్తిక (నేల) దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్న ముత్తారం ఎఓ చిందం శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ముత్తారం, ఖమ్మంపల్లి, మైదంబండ, రైతు వేదికల్లో ఉదయం 10గంటలకు రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాల్లోని రైతులు సకాలంలో రైతు వేదికల్లో హాజరై రైతులకు కల్పిస్తున్న అవగాహణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## చిన్నారిని ఆశీర్వదించిన జడ్పి చైర్మన్

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన తెరాసా పార్టీ మండల సోషల్ మీడియా ఇన్‌ఛార్జి బర్ల ప్రవీణ్ కుమార్తె శ్రేత నందిని మొదటి జన్మదిన వేడుకలు ఆదివారం జరుగగా పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆయన ఆశీర్వదించారు. కార్యక్రమంలో తెరాసా నాయకులు పూదరి సత్యనారాయణ గౌడ్, రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి, సర్పంచ్ అత్తె లలిత, ఉప సర్పంచ్ జంగ తిరుపతి రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మాదాసి రమేష్, అబ్బు రఘుపతి రెడ్డి, కాసు సదానందం, బర్ల రాజగట్టు, అగ్గిమల్ల కొమురయ్య తదితరులున్నారు.

## ముఖ్యమంత్రి జగిత్యాల సభను విజయవంతం చేయాలి

రామడుగు ప్రభాతవార్త:
ఈనెల 7న జగిత్యాలలో జరగనున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల టిఆర్ఎస్‌నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలోని వైశ్యభవనలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వీర్ల వెంకటేశ్వర్‌రావు, పార్టీ మండల అద్యక్షులు గంటల జితేందర్ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మెన్ మామిడి తిరుపతి, సింగిల్‌విండో చైర్మెన్ ఒంటెల మురళికృష్ణారెడ్డి, మాజీ ఎంపిపి కిష్టారెడ్డి, సర్పంచ్‌లు ఎంపిటిసిలు తదితరులు పాల్గోన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లికి చెందిన గడిగొప్పుల రాజు, పైడి అనూష, మంతెన సతీష్ ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుపత్రిలో చేరి వైద్యం చేయించుకొని మంథని శాసన సభ్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ద్వారా సిఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కులను మండల పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆదేశాల మేరకు ఆదివారం కాంగ్రెస్ నాయకులు అల్లం కుమారస్వామి ఆధ్వర్యంలో బాధితులకు చెక్కులను అందజేశారు. గడిగొప్పుల రాజుకు 35,500 రూపాయలు, పైడి అనూషకు 21,500 రూపాయలు, మంతెన సతీష్‌కు 15వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొలిపాక శంకర్, కుమ్మరి రమేష్, కన్నం సత్యనారాయణ, బగ్గని మొగిలి, మెంత్రి నర్సయ్య, ఓదెలు, పందుల రాజ్‌కుమార్, కట్ల శేఖర్, గోస్కుల సదయ్య తదితరులున్నారు.

## బాధితున్ని పరామర్శించిన జడ్పి చైర్మన్

ముత్తారం, ప్రభాతవార్త.
ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన ఎంబాడి మొగిలి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతుండగా ఆదివారం జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ బాధితున్ని పరామర్శించారు. అనారోగ్యానికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి, సర్పంచ్ అత్తె లలిత, ఉప సర్పంచ్ జంగ తిరుపతి రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మాదాసి రమేష్, అబ్బు రఘుపతి రెడ్డి, కాసు సదానందం, బర్ల రాజగట్టు, అగ్గిమల్ల కొమురయ్య తదితరులున్నారు.

## ధర్మ పరిరక్షణ కోసం శృంగేరి లో విద్వత్ సమ్మేళనం

చొప్పదండి ప్రభాతవార్త:



భారతీయ సనాతన సంస్కృతి సంప్రదాయాలు హిందు ధర్మ పరిరక్షణకోసం తెలంగాణ విద్వత్ సభ ఆధ్వ ర్యంలో శృంగేరిలోని శారద పీఠం జగద్గురువు శంకరాచార్య విధుశేఖర భారతి సన్ని దానంలో విద్వత్ సమ్మేళనం జరిగినట్లు విశ్రాంత ప్రిన్సిపాల్ ఎన్. సదాశివశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణలో పండుగలతేదిలు, ముహుర్తాల నిర్ణయంలో సందిగ్దం నెలకొన్నప్పుడే భారతీయ ధర్మ శాస్త్రాలను అనుసరించి తుది నిర్ణయం తీసుకోవాలని స్వామి సూచించారు. అనంతరం స్వామిజీ అందరికి ఆశీరనుగ్రహం అందించారు. ఈ సదస్సులోతెలంగాణ విద్వత్ సభ కార్యదర్శి దివ్యజ్ఞాన సిద్దాంతి, కోశాధికారి దర్శనం శర్మ, సమన్వయ కర్త భీమ్‌సేన్ మూర్తి, పంచాంగ కర్తలు రాష్ట్రంలో నలుమూలల నుండి పండింతులు, మేదావులు, పలువురుప్రముఖులు పాల్గొన్నారు.

**కోరుట్ల వార్త**

## 18ఏళ్లు నిండిన వారు ఓటు హక్కు కలిగి ఉండాలి

రామగిరి, డిసెంబర్04, ప్రభాతవార్త
18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును కలిగి ఉండాలని అందుకు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో నమోదు కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో ఓటు కొరకు దరఖాస్తు చేసుకొని ఓటు హక్కును పొందాలని మండల తాసీల్దార్ చల్లా రాంమోహన్ ఆదివారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళిరామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామంలోని ఓటు హక్కు నమోదు క్యాక్రమంను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఎల్‌ఓలు గ్రామంలోని 18ఏళ్లు నిండిన ప్రతివారి నుంచి దరఖాస్తులను స్వీకరించి వారికి ఓటుహక్కును కల్పించే విధంగా కృషి చేయాలన్నారు. అదే విధంగా గ్రామంలో ఓటు హక్కు కలిగిన వారు చనిపోయినా వారిని, గ్రామంలోని యువతులు వివాహం అయ్యి ఈ గ్రామం నుంచి వెళ్ళిపోయిన వారిని గుర్తించి, విచారించి వారి పేర్లను తొలంగించాలని సూచించారు. అదే విధంగా వివిధ నమోదు కేంద్రాలను డిప్యూటీ తాసీల్దార్ రాకేష్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రాజబాబు, సతీష్, తదితరులు నాయకులున్నారు.

## ఆలయ అభివృద్ధికి విరాళాలు

రామగిరి, డిసెంబర్04, ప్రభాతవార్త



మండలంలోని నాగేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయా నిర్మాణం అభివృద్ధికి, నిర్మాణం ఆనంతరం నెలకొల్పే గోదాదేవి మూర్తి పంచలోహాల వివిధ విగ్రహాలకు దాతలు విరాళంను ఆదివారం ఇచ్చారు. వివరాల్లోకి వేళ్ళితే ఇదే గ్రామంకు చెందిన దాత పల్లెర్ల లక్ష్మి స్వామిలు రూ.151000 వేల విలువ చెక్కును, కరీంనగర్‌కు చెందిన బాలంతుల రవి దంపతులు రూ.75000 వేల విలువ గల చెక్కులను విరాళంగా సర్పంచ్ ఓదేలుకు అందించారు. ఈ కార్యక్రమంలో తదితరులున్నారు.

## మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చేందుకే మహిళాసాధికారత కేంద్రాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చేందుకే రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ విజయమ్మ ఫౌండేషన్ ద్వారా మహిళా సాధికారత కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారని 3వ డివిజన్ కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్ శారద అన్నారు. మూడవ డివిజన్ అన్నపూర్ణ కాలనీ అంబేద్కర్ భవన్‌లో విజయమ్మ ఫౌండేషన్ వారి మహిళా సాధికారత కేంద్రం ఏర్పాటు చేయగా ఆదివారం ప్రారంభించారు. ఈ కుట్టు మిషన్ శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకొని, స్వయం ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేసుకొని, ఆర్థికాభివృద్ధి సాధించాలని అన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కో ఆర్డినేటర్ ఎడెల్లి శ్యాం, తెరాసా నాయకులు గోలివాడ చంద్రకళ, ఉడెం తిరుపతి, ముసిపట్ల రాజు, ఆర్‌పి స్వప్న, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గొట్టె లింగయ్య, ప్రధాన కార్యదర్శి చిలుక రాజయ్య, కాలనీ మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## జాతీయవాదుల స్ఫూర్తితో జగిత్యాలలో మహాసభల నిర్వాహణ

**ఈనెల 9 నుండి 11 వరకు ఏబివిపి రాష్ట్ర మహాసభలు**

**ఏబివిపి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ శంకర్**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబివిపి రాష్ట్ర మహాసభలు ఈనెల 9,10,11 తేదిలలో జగిత్యాల జిల్లా కేంద్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని ఏబివిపి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ శంకర్,రాష్ట్ర మహాసభల స్వాగత సమితి చైర్మన్ వాసం శివప్రసాద్‌లు తెలిపారు. మహాసభల నిర్వాహణ ఏర్పాట్ల కోసం ఆదివారం స్వాగత సమితి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగిత్యాల ప్రాంతం మొదటి నుండి జాతీయవాదులకు అడ్డాగా ఉందన్నారు. తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం వస్తుందనే భ్రమల్లో ఉంచి ఎంతోమంది యువకులను తీవ్రవాదం వైపు మరల్చిన నక్సలెట్లను ఎదిరించి జగిత్యాల గడ్డపై కాషాయ జెండాను ఎగిరించిన




చరిత్ర ఈ ప్రాంతానికి ఉందన్నారు. జగిత్యాల స్ఫూర్తితోనే రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా జాతీయ వాద సంస్థలు బలపడ్డాయని తెలిపారు. తీవ్రవాదులత పోరాడి అమరులైన రామన్న,గోపన్న,జితేంధర్‌రెడ్డి,మధుసూధన్‌గౌడ్‌ల స్ఫూర్తిని నేటి తరం యువతకు అందించాలనే ఉద్ధేశంతో ఎబివిపి 41వ రాష్ట్ర మహాసభలను జగిత్యాలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. మూడు రోజులపాటు జరగ నున్న ఈ మహాసభల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి విద్యార్థి నాయకులు, ప్రొఫెసర్లు, లెక్చరర్లు, ఉపాధ్యాయులు పాల్గొంటు న్నారు. రాష్ట్రంలో విద్యారంగ స్థితి, సామాజిక, ఆర్థిక,రాజకీయ పరిస్థి తులపై పలు చర్చలు,తీర్మానాలు చేయడం జరుగు తుందని తెలిపారు. మహాసభల మొదటి రోజు ఎబివిపి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక జరుగు తుందని, రెండవ రోజు జగిత్యాల పట్టణంలో విద్యార్థి శక్తి ప్రదర్శన పేరుతో భారీ ర్యాలీని నిర్వహిస్తామని తెలిపారు. పట్టణంలోని గీతా విద్యాలయం గ్రౌండ్లో జరుగనున్న ఈ మహాసభలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ సమావేశంలో ఎబివిపి రాష్ట్ర సంఘటన కార్యదర్శి కరుణాకర్, మహాసభల స్వాగత సమితి కార్యదర్శి మ్యాన మహేష్, ఉపాధ్యాక్షులు ముసిపట్ల రాజేంధర్, యాద రామకృష్ణ,సభ్యులు డాక్టర్ భీమనాతిని శంకర్,ముదుగంటి రవీంధర్‌రెడ్డి, ఏసిఎస్ రాజు,బెజ్జంకి సంపూర్ణచారి,బోనగిరి దేవయ్య, నరేంద్రరావు, రాజశేఖర్, మురళి, రాజుసాగర్, సాయి, నవీన్, నందు పాల్గొన్నారు.

## జంజర్ల స్వామి కుటుంబసభ్యులను పరామార్శించిన శ్రీనుబాబు

*మంథని రూరల్ - ప్రభాతవార్త*



మంథని మండలం సూర్యపల్లి గ్రామానికి చెందిన జంజర్ల స్వామి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కరీంనగర్‌లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యులను ఆదివారం శ్రీపాదట్రస్టు చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు కలసి వారిని ఓదార్చి ధైర్యాన్ని అందించారు. కరీంనగర్ అపోలో అసుపత్రిలో చికిత్స పొందుతున్న జంజర్ల స్వామి త్వరగా కొలుకుని ఇంటికి తిరిగి వస్తాడన ఆయన అన్నారు. ఆయన వెంట యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్ల నాగరాజు, గ్రామశాఖ అధ్యక్షుడు రేపాక శ్రీనివాస్,వార్డు సభ్యులు సురేశ్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు కేంద్రాలను సద్వినియోగం చేసుకొండి

**- తాహసీల్దార్ బండి ప్రకాశ్**

*మంథని - ప్రభాతవార్త*



ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు 18 సంవత్సరాలు నిండిన వారు కొత్త ఓటరుగా నమోదు కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు నామోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంథని సహాయ ఓటరు నమోదు అధికారి బండి ప్రకాశ్ కోరారు. ఆదివారం మంథని పట్టణంలో జరుగుతున్న ఓటరు నమోదు కార్యక్రమం కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో బాగంగా ఫారం-6ద్వార నూతన ఓటు, ఫారం-7 ద్వార ఓటు తొలగింపు, అభ్యంతరం, ఫారం-8 ద్వార ఓటు బదిలీ సవరణలు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఫారం-68 ద్వార వయోజన ఓటుకు ఆధార్‌లింకు, అదేవిధంగా వందశాతం వయోజన ఓటు నమోదు అయ్యేలా చూడాలన్నారు. అదేవిధంగా 100శాతం ఓటుకు ఆధార్ లింకు అయ్యేలా చూసుకోవాలన్నారు. ఆయన వెంట ఆర్‌ఐ రాజిరెడ్డితో పాటు పలువురు బిఎల్‌వోలు ఉన్నారు.

## ప్రభుత్వం వంజరి కులస్తులను ఆదుకోవాలి

**వంజర సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



ప్రభుత్వం వంజరు కులస్తులను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతనంగా ఏర్పడిన కార్యవర్గం అధ్యక్షులుగా పొతునిక మహేష్ ఉపాధ్యాక్షులుగా లవంగ శ్రీనివాస్,లవంగా రాజేంధర్,లవంగ రాములను అభినందించారు. వంజరి కులస్థులకు వాస్తవంగా ఒక ప్రత్యేకంగా ఒక వృత్తి లేదని,వ్యవసాయంగా మాత్రమే మొదటి నుండి వ్యవసాయ అధికారికంగా మాత్రమే జగిత్యాల పట్టణం ఇతర గ్రామాలలో,వీరు ఉపాధి పొందుతూ జీవనం కొనసాగిస్తున్నారు. భవిష్యత్తులో వ్యవసాయంతో పాటుగా,వ్యవసాయ అనుభందకంగా కాని స్వయం ఉపాధి రంగంగా కాని,ప్రభుత్వ పరంగా చేయూత అన్ని వర్గాల వారికి ఉపాధి పథకాలు పొందడానికి కావలసిన ఆర్థిక వనరులను ప్రభుత్వం సమకూర్చాలి. ప్రభుత్వం బాధ్యతగా భావించాలి. వివిధ కులాలకు ప్రోత్సాహం సమకూరుస్తున్న మాదిరిగా వంజరి కుల,సోదరులకు ఉపాధి,ప్రోత్సాహం కల్పించాలని ఎమ్మెల్సీ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి: ఎంపీపీ తానిపర్తి స్రవంతి

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఎలిగేడు ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు అన్నారు. ఆదివారంలో ఎలిగేడు మండలం లాలపల్లె గ్రామంలో ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ డిసెంబర్ 3,4 తేదీలలో అన్ని గ్రామాలు ప్రత్యేక క్యాంపియన్ ద్వారా ఓటర్ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నారని 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజమ్మ, సర్పంచ్ సింగిరెడ్డి,ఎల్లవ్వ,ఆర్ ఐ బి ఎల్ ఓ టీచర్లు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అత్యవసర సమావేశం

*చొప్పదండి ప్రభాతవార్త:*



పట్టణంలోని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నియోజకవర్గ స్థాయి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ గుంటి మల్లయ్య ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తడగొండ సత్యరాజ్‌వర్మ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో న్యాయ స్థానాలకు అఉత్యన్నత గౌరవం ఉన్న వారిచ్చిన తీర్పులను కూడా పక్కనపెట్టి ప్రజా స్వామ్యాన్ని చేయడం సిగ్గుచేటన్నారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అదినేత్రి షర్మిలారెడ్డి తెలంగాణ రాష్ట్ర హైకోర్టుఅనుమతి మేరకు ఈనెల 4 నుండి 14 వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జరుగనున్న ప్రజా ప్రస్థానం పాదయాత్ర జరగాల్సి ఉండగా అర్ధరాత్రి 11.30 గంటల ప్రాంతంలో పోలీసులు నోటీసులు ఇచ్చి ఆప్కానికంగా నిలిపివేయడం ప్రజాస్వామ్యాన్ని చేయడం అన్నారు. ఈ కార్యక్రమంలో రామడుగు మండల పార్టీ అద్యక్షులు అత్తపురం తిరుపతి, చొప్పదండి మండల అద్యక్షులు సింగిరెడ్డి రాజేంద్రరెడ్డి కొడిమ్యాల మండల అద్యక్షులు ఎడపల్లి అరుణ్‌కుమార్, పార్టీ నాయకులు నేరెల్ల స్వామి, కుక్కల పెద్దలక్ష్మి రొడ్డవేని తిరుపతి, కల్లెం ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సదిశ స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన గణిత ప్రతిభ పోటి పరీక్షకి విశేష స్పందన

*చొప్పదండి ప్రబాతవార్త:*

సదిశ ఫౌండేషన్ వారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర తెలంగాణలోని 6 జిల్లాలలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గత 10 సంవత్సరాలుగా గణిత ప్రతిభ పరీక్షన నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా తెలంగాణలోని ఉమ్మడి సూర్యపేట, ఖమ్మం, వరంగల్, కరీంనగర్ ఆంధ్రపదేశ్‌లోని గుంటూరు, మహారాష్ట్రలోని నాందేడ్ 4300 వందల మంది విద్యార్థులు ఈ పరీక్షలోపాల్గొన్నారు. ఇందులో నుండి 48 మంది విద్యార్థులను ఎంపిక చేసి 2 సంవత్సరాల ఇంటర్మీడియేట్ చదువుతోపాటు హస్టల్ వసతికి అయ్యే ఖర్చులు సంస్థఅందిస్తుందని సంస్థ నిర్వహకులు తెలిపారు. ఇందులో 356 మంది వాలంటీర్లు సంస్థనిర్వహించే ఈ



మంచి పనికి తోడుగా తమ వంతు సహకారం అందిస్తున్నారని సదిశ సంస్థ డైరెక్టర్ ద్యావ నవీన్ రెడ్డి గజ్జెల ప్రవీన్ తెలిపారు. ఈ సంస్థ వ్యవస్థాపకులు ముచ్చర్లగోవర్ధన్ రెడ్డి వాలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపారు. కరీంనగర్‌లో అడగగానే సెంటర్ ఇచ్చి మాకు సహకరించిన చైతన్య విద్యా సంస్థల చైర్మెన్‌ముద్దసాని రమేష్ రెడ్డికి, ప్రిన్సిపాల్ జగన్‌మోహన్‌రెడ్డికి సిబ్బందికి సదిశ ఫౌండేషన్ వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మెటుపల్లి వార్త

# నూతన గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం కనపర్తి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనానికి గ్రామ సర్పంచ్ పర్లపల్లి రమేష్, ఉప సర్పంచ్ అల్లపు రెడ్డి దేవేందర్ రెడ్డి విచ్చేసి ఆదివారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలతో పాటు నూతన భవనాల నిర్మాణం, సిసి రోడ్లు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిఎస్సార్ నిధుల కింద విడుదలైన 20 లక్షల రూపాయల వ్యయంతో నూతన భవనం నిర్మాణం చేయడం



జరుగుతుందని, గ్రామాభివృద్ధికి తమ వంతు సహకారం ఉంటాయని వారన్నారు. ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మోరే స్వామి, కిష్టంపేట సర్పంచ్ ముత్తయ్య, మాజీ సర్పంచులు నాగపూర్ వెంకటేష్, మహేందర్ రెడ్డి, వార్డు సభ్యులు కర్ణ తిరుపతి, అడిగొప్పుల అశోక్, ఈరెల్లి రమేష్, బంగారి సారయ్య, బంగారి సంధ్య, కాంతాల లావణ్య, పంజాల పుష్ప, ఎల్కపల్లి నిర్మల, పులి స్రవంతి, నాయకులు అలేటి శ్రీనివాస్ రెడ్డి, తాటికొండ శ్రీనివాస్, గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, కుల పెద్ద మనుషులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్పస్వామి మెట్లపూజ

### -అయ్యప్పకు పంచామృత అభిషేకాలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

పట్టణంలోని కళానగర్‌లో అయ్యప్పస్వామి మెట్లపూజ ఆదివారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పెరుస్వామి గుగ్లావత్ రాజేంధర్ స్వామి ఇంట్లో గురుస్వామి కాశెట్టి రవికుమార్ గణపతి, సుబ్రహ్మణ్యం, కలశ, శంకు, గంట, ధ్వజస్థంభం, పూజలు చేసి అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం దివ్య పదునెట్టంబడి పూజ చేసి 18మెట్లకు కర్పూర హారతితో వెలిగించి పంచాహారతులు సమర్పించారు. అయ్యప్ప పూజలో భక్తుల భజనలు అలరించాయి. ఈకార్యక్రమంలో స్వాములు, సౌడల సంజీవ్, నునావత్ రవి, యాదగిరి, అమృత్‌లాల్, మల్లేష్, రమణ, అరె రమేష్, అద్వాల శ్రీధర్, బెజ్జారపు శ్రీనివాస్, గుమ్మల నరేష్, వంశీ, కృష్ణ, బస్వరాజు, మహేష్, నరేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## జువ్వాడి గెలవబోతున్నాడానే సహించలేకే టిఆర్ఎస్, బిజెపి కుట్రలు

### -కాంగ్రెస్ పట్టణ మహిళాధ్యక్షురాలు భవితారాణి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావురావు ఖచ్చితంగా గెలవబోతున్నాడని సహించలేకే టిఆర్ఎస్, బిజెపి నాయకులు కుట్రలు చేస్తున్నారాని కాంగ్రెస్ పట్టణ మహిళాధ్యక్షురాలు అందె భవితారాణి తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ టిఆర్ఎస్, బిజెపి పార్టీలు చేయించిన సర్వేల్లో తెలిపోవడంతో జీర్ణించుకోలేని టిఆర్ఎస్, బిజెపి నాయకులు మతిభ్రమించి నర్సింగరావు పార్టీ మారబోతున్నారాని దుష్ప్రచారం చేస్తున్నారాని ఇట్టి ప్రచారాన్ని మానుకోకపోతే టిఆర్ఎస్, బిజెపి కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. టిఆర్ఎస్, బిజెపి నాయకుల ఆగడాలను ప్రజలు గమనిస్తున్నారాని, జువ్వాడి నర్సింగరావు ఎట్టి పరిస్థితుల్లో పార్టీ మారడం లేదని, రాబోయే రోజుల్లో ప్రజల పక్షాన, రైతులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, సబ్బంద వర్గాల పక్షాన వారి సమస్యల పరిష్కారానికి నిర్విరామంగా ప్రజా ఉద్యమాలు చేసి వారికి అండగా నిలబడి ఉంటారాని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలో, రాష్ట్రంలో, కేంద్రంలో గెలిచేది కా ంగ్రెస్ పార్టీయేనని తెలిపారు.

## అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటు మాటలకే పరిమితి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి డివిజన్‌లో అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పలుమార్లు చెప్పారాని ఇట్టి ఏర్పాటు మాటలకే పరిమితి అయ్యిందని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షుడు మేకల తుకారాం తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అలాగే పట్టణంలోని అంబేద్కర్ పార్క్‌లో అభివృద్ధి పనులు చేస్తానని ప్రతి కార్యక్రమంలో తెలిపారాని కానీ ఇంత వరకు ఏ మాత్ర పట్టించుకోవడం లేదని ఆవేదనను వ్యక్తం చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పగుళ్ళు ఏర్పడ్డాయని ఇట్టి సమస్యలు పరిష్కారించాలని మున్సిపల్ కమీషనర్ అధికారికి విన్నవించిన్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు, ఎమ్మెల్యే స్పందించి స్టడీ సర్కిల్ గురించి కచ్చితమైన నిర్ణయం తీసుకుని పార్క్ కూడా మంచి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రజా సంగ్రామ యాత్రను విజయవంతం చేయాలి

### -రాష్ట్ర సంగ్రామ యాత్ర సహ ఇంచార్జి వీరేంధర్‌గౌడ్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

ప్రజా సంగ్రామ యాత్రను విజయవంతం చేయాలని రాష్ట్ర సంగ్రామ యాత్ర సహ ఇంచార్జి తుళ్ళ వీరేంధర్‌గౌడ్ కోరారు. ఆదివారం పట్టణంలోని వెంకటర్‌రెడ్డి గార్డెన్స్‌లో ప్రజా సంగ్రామ యాత్ర సమావేశం అధ్యక్షత వహించిన మొరపెల్లి సత్యనారాయణ జరగగా ముఖ్య అతిథిగా హాజరైన వీరేంధర్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి బండి సంజయ్‌కుమార్ నిర్వహిస్తున్న పాదయాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని ఈ జిల్లాలో యాత్రను పెద్ద ఎత్తున విజయవంతం చేయడానికి సంగ్రామ యాత్ర కమిటిని నియమించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, జిల్లా యాత్ర ప్రముఖ్ మధుకర్, మాజీ ఎమ్మెల్యే విజయ్‌పటేల్, రాజ్యవర్ధన్, అర్జున్‌రెడ్డి, సుఖేందర్‌గౌడ్, పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, నవీన్, జెఎన్ వెంకట్, తుల ఉమ, పూదరి అరుణ, కన్నం అంజయ్య, సత్యం, మదన్‌మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షునిగా సతీష్

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



టీఆర్ఎస్ సుల్తానాబాద్ మండల యూత్ అధ్యక్షునిగా నారాయణపూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు గుడుగుల సతీష్‌ను ఏకగ్రీవంగా నియమించారు. ఈ సందర్భంగా సతీష్ ఆదివారం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను నియామకం చేసినందుకు ఎమ్మెల్యే దాసరికి, ఎంపీపీ బాలాజీరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్, మండల అధ్యక్షుడు ప్రేమ్‌చందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి గ్రామగ్రామాన అతిత్వరలో గ్రామ కమిటీలు వేసి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని పేర్కొన్నారు. ఈనియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## గోధూర్‌లో ఘనంగా మల్లన్న జాతర

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండలంలోని గోధూర్ గ్రామంలో ఆదివారం మల్లన్న జాతర మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటి, గ్రామాభివృద్ధి కమిటిల ఆధ్వర్యంలో జాతర మహోత్సవానికి ఏర్పాటు చేయగా మేళాతాళాలతో భక్తులు బోనాలను ఊరేగింపుగా తీసుకవచ్చి భక్తి శ్రద్ధలతో స్వామి వారికి సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోమ ప్రభాకర్, గ్రామాభివృద్ధి కమిటి అధ్యక్షుడు బూరం సంజీవ్, ఉత్సవ కమిటి అధ్యక్షుడు బైరి వెంకటస్వామి, సంగ శ్రీనివాస్, గడ్డం స్వామి, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## వివాహానికి చేయూతగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మండలంలోని ఆత్మనగర్ గ్రామంలోని శ్రీనివాస్-మీనా దంపతులు కుమార్తె వర్షిణి వివాహానికి ఆర్థిక సోమత ఇబ్బందిగా మారి బాధపడుతున్న విషయం గురించి సమాచారం ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్‌కు అందించగా ట్రస్ట్ ఆధ్వర్యంలో వివాహ సమయంలో 300 మందికి భోజనానికి సరిపడా సామాగ్రి, పట్టుచీర, స్టీల్ సామాగ్రిని ఆదివారం అందజేసి చేయూతగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు సుర్గి శ్రీనివాస్‌గౌడ్, విజయ్, మనోజ్, గణేష్, రమ, భగత్, అరవింద్, ఈశ్వర్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన పెట్రోల్ బంకును ప్రారంభించిన ఎమ్మెల్యే

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



మండలంలోని అల్లిపూర్ గ్రామంలో నూతనంగా నిర్మాణమైన ఎస్‌వి పెట్రోల్ బంకును పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాల వ్యవసాయ ట్రాక్టర్లకు, వాహనదారులకు బంకు అల్లిపూర్, మద్దికుంట సమీపంలో అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కర్యక్రమంలో ఎంపీపీ బాలాజీరావు, మార్కెట్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్, మండల అధ్యక్షుడు ప్రేమ్‌చందర్‌రావు, అల్లిపూర్ సర్పంచ్ వసంత, సింగిల్‌విండో చైర్మన్ అన్నెడి మైపాల్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కుల సంఘాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల,ప్రభాతవార్త :

కుల సంఘాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ వంజరి సంక్షేమం సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న,జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్,అనంతరం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన పోతునక రమేష్,ప్రధాన కార్యదర్శి లవంగ రాజేంధర్,ఉపాధ్యాక్షులు లవంగా శ్రీనివాస్,సహాయ కార్యదర్శి లవంగ రాము,కోశాధికారి బానుక భాస్కర్‌లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో వంజరీ సంఘం సభ్యులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మండలంలోని ప్రైవేట్ విద్యాసంస్థలు నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నాయని రిటైర్డు ప్రధానోపాధ్యాయుడు మాడిశెట్టి శ్యాంసుందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల పూర్తి వివరాల కోసం ఆర్టీఐ ద్వార సంబంధిత ఎంఇవోకు, డిఇవో, ఆర్‌జెడిఎస్‌ఈ వరంగల్ సిడిఎస్‌ఈటిఎస్ హైదరాబాద్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఇంతవరకు సమాచారం ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైన విద్యాశాఖ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలల నిర్వాహణపట్ల తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

### భౌతిక కాయానికి
## నివాళులు అర్పించిన గెల్లు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం కోర్కల్, నర్సింహుల పల్లె, శ్రీరాములపేట గ్రామాల ఎంపిటిసి సంగ స్వరూప - సమ్మయ్య మామ సంగ రాజకొమురయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి భౌతిక కాయానికి హుజురాబాద్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆదివారం నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గెల్లు వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**- నివాళులు అర్పించిన ఎంపిపి....**

ఆదివారం ఎంపిటిసి సంగ స్వరూప భర్త సమ్మయ్యకు పితృ వియోగం జరగగా తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, ఎంపిటిసిలు రాంచందర్, పద్మలత రమేష్, సర్పంచ్ వరలక్ష్మి రమేష్ మృతుని భౌతికకాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### ఉత్తర తెలంగాణ కన్వీనర్‌గా
## గుండేటి ఐలయ్య యాదవ్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని హరిపురం గ్రామానికి చెందిన గుండేటి ఐలయ్య యాదవ్ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు చేసి తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సిఎం కేసీఆర్ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటి ఏర్పడ్డది. అందులో పెద్దపల్లి జిల్లా ఫోరం అధ్యక్షునిగా గుండేటి ఐలయ్య యాదవ్‌ను నియమించడమే కాకుండా ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్రస్థాయి సమావేశం అనంతరం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉత్తర తెలంగాణ కన్వీనర్‌గా గుండేటి ఐలయ్య యాదవ్‌ను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండల జిల్లా రాష్ట్ర స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమకారుల ఫోరాన్ని బలోపేతం చేయాలని, తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారన్నారు.

## నేడు రైతులకు అవగాహన సదస్సు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

మృత్తిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంగడి బజారులో సోమవారం రైతులకు రామగిరి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల సౌజన్యంతో అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి బండి ప్రమోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ హాజరవుతారని తెలిపారు. కార్యక్రమానికి రైతు బంధు సమితి సభ్యులు, రైతులు, మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.




## ఉచిత కంటి ఆపరేషన్లు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పావని కంటి ఆసుపత్రి,అపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజవర్గానికి చెందిన నిరుపేదలు 16 మందికి ఉచిత శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,డా.విజయ్.ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్న,బీర్‌పూర్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి అజీత్‌రావు,ఆసుపత్రి సిబ్బంది,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జగిత్యాల,ప్రభాతవార్త :



ఎస్‌కెఎన్‌ఆర్ డిగ్రీ కళాశాలలో 1994-97 బ్యాచ్‌కి చెందిన సుమారు 70 మంది సైన్స్ విద్యార్థులందరూ కొండగట్టు బృందావనంలో ఆదివారం కలిశారు.వారందరూ 25 సంవత్సరాల క్రితం గడిపిన వారి అనుభవాలు,చేదు,తీపి జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు.25 సంవత్సరాల తర్వాత కలిసిన వారు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సేవలో పాలు పంచుకోవాలని తీర్మానించారు.

## నేటి నుంచి మూడు రోజుల పాటు ప్రదర్శనలను జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.

నేటి నుంచి మూడు రోజుల పాటు జరిగే ఇన్‌స్పైయిర్, జిల్లా వైజ్ఞానిక, గణిత, పర్యావరణ ప్రదర్శనలను విజయవంతం చేయాలని డిఇఒ మాధవి ఒక ప్రకటనలో కోరారు. సోమవారం నుంచి బుధవారం వరకు రామగుండం ఎన్టీపీసీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ ప్రదర్శనలు జరుగనున్నాయని తెలిపారు. కాగా ఆదివారం మధ్యాహ్నం ఎన్టీపీసీ ఉన్నత పాఠశాలలో ఆమె వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాట్లను పరిశీలించారు. సోమవారం మధ్యాహ్నం నుంచి బుధవారం మధ్యాహ్నం భోజన విరామం వరకు జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు ఈ ప్రదర్శనను తిలకించేందుకు అనుమతింపడుతారని తెలిపారు. ఇందులో 66 మంది ఇన్‌స్పైర్ అవార్డులకు ఎంపికైన విద్యార్థులతో పాటు రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనకు సంబంధించి 200 మంది విద్యార్థులకు పైగా తమ ఎగ్జిబిట్స్‌తో హాజరవుతారని వివరించారు. ఆమె వెంట మండల విద్యాధికారి డి.లక్ష్మీ, జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావు, ప్రధానోపాధ్యాయులు ఎస్.హరి ప్రసాద్, వి.శ్రీధర్, ఎన్‌సిఎస్‌సి అకాడమిక్ కోఆర్డినేటర్ ఎం.నరేష్, పి.శ్రీధర్, కె.సంతోష్ పాల్గొన్నారు.



## అదనపు గది నిర్మాణానికి భూమి పూజ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



పెద్దపల్లి పట్టణం 13వ వార్డులో సిడిపి నిధులు ద్వారా 5లక్షల రూపాయల వ్యయంతో బ్రాహ్మణ సంఘం అదనపు గది నిర్మాణానికి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆదివారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ నెల 9న ఛలో హైదరాబాద్ బ్రహ్మ గర్జనకు సంబంధించిన పోస్టర్‌ను అనంతరం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి, వైస్ చైర్ పర్సన్ నజ్మీన్ సుల్తానా మోబిన్, కౌన్సిలర్ సోని శ్రీకాంత్, బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కిషన్ రావు, నాగేశ్వర్ రావు, ప్రభాకర్ రావు, లక్ష్మణ మూర్తి, తెరాస ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిఎంకు అభినందనలు తెలిపిన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తుల సంఘం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 ఏరియాకు జిఎంగా కల్వల నారాయణ బాధ్యతలు చేపట్టి మూడు సంవత్సరాలు అయిన సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తుల సంఘం ఆర్జీ 1 ఏరియా ఉపాధ్యక్షులు ఈర్ల రాజేష్ ఆధ్వర్యంలో ఆయనకు ఆదివారం బొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సింగరేణిలోనే ఆర్జీ 1 ఏరియాను అగ్రగామిగా నిలపడం పట్ల ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా లైజన్ ఆఫీసర్ దొంత వెంకటేశ్వర్లు, ఏరియా ఆర్గనైజింగ్ సెక్రటరీ గడ్డం శంకర్, 2ఎ గని ఫిట్ సెక్రటరీ పులియాల సతీష్ కుమార్, 11ఎ గని ఫిట్ సెక్రటరీ కొమ్ము రాకేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆరెపల్లి దొరబాబు, నాయకులు అంజయ్య, అసోసియేషన్ సభ్యులున్నారు.

## యువత ఓటరు నమోదుగా చేసుకోవాలి

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



18 ఏళ్లు నిండిన వారు ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తహశీల్దార్ దత్తు ప్రసాద్ సూచించారు. మండలంలోని జూలపల్లి గ్రామంలో ఆదివారం మండల తహశీల్దార్ దత్తు ప్రసాద్ ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాన్ని పరిశీలించారు. ఓటరు జాబితాలో తప్పులుంగా పేర్లు ఉంటే ఈ కార్యక్రమం ద్వారా సవరణ చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భన కార్యక్రమంలో సర్పంచ్ బొల్లెపల్లి శంకర్ గౌడ్, డిప్యూటీ తహశీల్దార్ విజయ్, బిఎల్ఓలు పాల్గొన్నారు.

## నేడు రైతులకు అవగాహన సదస్సు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

మృత్తిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంగడి బజారులో సోమవారం రైతులకు రామగిరి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల సౌజన్యంతో అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి బండి ప్రమోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ హాజరవుతారని తెలిపారు. కార్యక్రమానికి రైతు బంధు సమితి సభ్యులు, రైతులు, మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

మండలంలోని నాగారం గ్రామానికి చెందిన భూస చిన్నయ్యకు 18వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు కాగా తెరాసా నాయకులు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు దీకొండ కొమురయ్య, సర్పంచ్ ఈటవేన కొమురమ్మ కొమురయ్య, ఉప సర్పంచ్ మాడిశెట్టి శంకరయ్య, మాజీ జడ్పిటిసి మేకల సంపత్ యాదవ్, నాయకులు నడిగొట్టు సంపత్, పెండ్లి నారాయణ, పంతకాని రవి, నాయకులు మాడిశెట్టి రాయమల్లు, పోగుల రాయమల్లు పాల్గొన్నారు.

# ఓటరు నమోదులో ప్రజలను చైతన్యవంతం చేస్తున్న అధికారులు

**- మంథని నియోజకవర్గంలో కొత్తగా 5287 ధరఖాస్తులు**

**- అధిరారులతో సమన్వయం చేస్తున్న ఎఈఆర్వో బండి ప్రకాశ్**



**మంథని - ప్రభాతవార్త:** భారత ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు జనవరి 1,2023నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు కొత్త ఓటరుగా నమోదు కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు నామోదు కార్యక్రమాన్ని మంథని అసెంబ్లీ నియోజకవర్గంలోని 10మండలాల్లో అధికారులతో సమన్వయం చేసుకుంటూ అధికశాతం ఓటరు నమోదుకార్యక్రమాన్ని చేయించే విధంగా మంథని నియోజకవర్గం సహాయ ఓటరు నమోదు అధికారి (ఎఈఆర్వో) బండి ప్రకాశ్ తనదైన శైలిలో కృషిచేస్తున్నారు. దీనిలో భాగంగా గత నెల రోజుల నుండి నియోజకవర్గంలోని 10 మండలాల ఎఇఆర్వోలతో పాటు, సూపర్వైజర్లు, బిఎల్వోలతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ వారితో మండలాల వారిగా సమావేశాలు నిర్వహించుకునేలా మండలాల్లోని ఎఇఆర్వోలకు సూచనలు చేస్తూ ఓటరునమోదు కార్యక్రమాన్ని ముందుకు తీసుకెలుతున్నారు. మంథని నియోజకవర్గంలో 288 పోలింగ్బూతులు ఉండగా ఓటరు నమోదు కార్యక్రమంతో పాటు ఫారం-6, ఫారం7, ఫారం-8ద్వార ధరఖాస్తులను స్వీకరించారు. వీటిలో నవంబర్ 9 నుండి డిసెంబర్ 3వరకు 287 ధరఖాస్తులు వచ్చాయన్నారు. ఫారం-6 ద్వార నూతన ఓటు, ఫారం-7ద్వార ఓటు తొలగింపు, ఫారం-8ద్వార ఓటు బదిలీ సవరణలు జరిగాయాన్నరు. అదేవిధంగా ఫారం 68ద్వార ఓటుకు ఆధార్లింకు 100శాతం వయోజన ఓటు నమోదు అయ్యేలా అదేవిధంగా ప్రతి ఒక్కరు ఓటుకు ఆధార్ లింకు చేసుకోవాలని ఆయన కోరారు. డిసెంబర్ 8వరకు మాత్రమే ఓటు నమోదు చేసుకునే అవకాశం ఉన్నందున ఇంకా ధరఖాస్తుచేసుకోని వారు సమీపంలోని బూతులెవల్ అధికారి గాని తాహసీల్దార్ కార్యాలయంలో గాని సంబధిత ఆధారాలతో ధరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. డిసెంబర్ 25నాటికి కొత్త ఓటరు లిస్టు తయారు అవుతుందని అదేవిధంగా జనవరి 5న తుదిజాబితా వెలువడుతుందన్నారు. దీనిలో బాగంగా బూత్లెవల్ అధికారులు ఇంటిఇంటి సర్వేకు వచ్చినపుడు యువ ఓటరు 18సంవత్సరాలు నిండిన వారి వివరాలు ఇవ్వాలని ఆయన అన్నారు. మంథని అసెంబ్లీ నియోజకవర్గంలోని 10మండలాలు మంథని, ముత్తారం, కమాన్పూర్, రామగిరి, పాలకుర్తి, మల్హార్, కాటారం, మహాముతా _రం, మహాదేవపూర్, పలిమెలలోని మొత్తం 288 పోలింగ్కేంద్రాల్లో 288 బిఎల్వోలు, 29మంది సూపర్వైజర్లు, 10మంది ఎఈఆర్ఓలు, 1 ఈఆర్ఓ నేతృత వ్ంలో ఈ ఓటు నమోదు కార్యక్రమం కొనసాగుతుందని వీటిని ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని ప్రజాస్వామ వ్ంలో ఓటుహక్కును వినియోగించుకోవాలని ఆయన అన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న రామగుండం ఎమ్మెల్యే



**గోదావరిఖని, ప్రభాతవార్త:** 7 శనివారాలు శ్రీవారి దర్శనం, తలనీలాల సమర్పణలో భాగంగా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తలనీలాలు సమర్పించి, స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని తనకు ప్రసాదించాలని వేడుకున్నారు. సిఎం కెసిఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని మొక్కుకున్నారు. ఆయన వెంట డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్ పెంట రాజేష్ ఉన్నారు.

# అల్ఫోర్స్ గణిత ఒలంపియాడ్ పరీక్షకు విశేష స్పందన





**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** భారతదేశ గణిత శాస్త్ర అభివృద్ధికి,విద్యార్థి లోకానికి నూతన శకాన్ని అందించినటువంటి మహనీయుడు శ్రీనివాస రామానుజన్ అని డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం కరీంనగర్ వావిలాలపల్లిలోని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో గణిత ఒలంపియడ్ పరీక్ష మొదటి దశ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాల వేసి ఆయన ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రామానుజన్ చేసినటువంటి సేవలు వెలకట్టలేనివని అన్నారు.చిన్నతనం నాటినుండే గణిత శాస్త్రం పట్ల చాలా దృష్టి సారించారనీ,అదే ఆసక్తిని క్రమక్రమేన పెంపొందించుకొని పలు శాస్త్రవేత్తలు చేపట్టినటువంటి పరిశోధనలకు ఆకర్షితులై ప్రత్యేకంగా రామానుజన్ గణిత శాస్త్రంలో వివిధ నూతన విషయాలకు భీజం వేశారని పేర్కొన్నారు.గణిత శాస్త్రం పట్ల పట్టు సాధించి అనతి కాలంలోనే,అతి చిన్న వయస్సులోనే అద్భుతాలను సృష్టించారని తెలిపారు.గణిత శాస్త్రంలో పలు విషయాలకు నూతన శాస్త్రాన్ని కనుగొన్నది రామానుజనే అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు.వివిధ కళాశాలలో విద్యను అభ్యసించినప్పటికీ తనకున్న పరిజ్ఞానంతో గణితంలో పట్టు సాధించి ప్రపంచంలో ప్రఖ్యాతి ప్రతిభను కనబర్చి ఘన విజయాలు సాధించరని తెలిపారు.రామానుజన్ స్మృతిలో ఈ పరీక్షను ప్రతి సంవత్సరం ఒక సాంప్రదాయంగా నిర్వహించడం జరుగుతున్నదని చెప్పారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో పరీక్షను గంట పాటు నిర్వహించడం జరిగిందని వెల్లడించారు.గణిత శాస్త్రంలో సులభ విషయాలను నేర్చుకొని విద్యార్థులు ముందంజంలో ఉండడానికి కృషి చేయాలని కోరారు.మొదటి దశలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఈ నెల 18వ తేదీన కరీంనగర్ లోని వావిలాలపల్లిలోని అల్ఫోర్ ఇ టెక్నో కళాశాలలో తుది దశ పోటీలను నిర్వహించడం జరగుతుందని పేర్కొన్నారు.ఈ నెల 22వ తేదీన కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకల్లో భాగంగా ముఖ్య అతిథుల చేతుల మీదుగా విజేతలకు బహుమతలును ప్రదానం చేయడం జరుగుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో నిర్వహించిన ఈ పరీక్షలో 12,123 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దూర విద్య పితామహుడు ప్రొఫెసర్ గడ్డం రామ్ రెడ్డి జయంతి వేడుకలు



**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** దేశంలో మొదటి సార్వత్రిక విశ్వవిద్యాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయాన్ని స్థాపించి,మొదటి వైస్ ఛాన్సలర్గా దూర విద్యా పితామహుడు రామ్ రెడ్డి బాధ్యతలు నిర్వహించారని కరీంనగర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఉపసంచాలకులు రాజేందర్ రెడ్డి అన్నారు.రామ్ రెడ్డి జయంతినీ పురస్కరించుకొని ఆదివారం కరీంనగర్లో శ్రీరాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎదురుగా ఉన్న ప్రొఫెసర్ జి.రామ్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోని మొదటి సార్వత్రిక విశ్వవిద్యాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయాన్ని స్థాపించి,మొదటి వైస్ ఛాన్సలర్గా, అదేవిధంగా యుజిసి చైర్మన్గా కూడా రామ్ రెడ్డి పనిచేశారని పేర్కొన్నారు. ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ వ్యవస్థాపకుడిగా,వైస్ చాన్స్లర్ గానూ పనిచేసిన ప్రొఫెసర్ జి రామ్రెడ్డి కరీంనగర్ జిల్లాకు చెందిన వ్యక్తి కావడం గొప్ప విషయమని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు, ఆర్టీసీ మాజీ చైర్మన్ ఉచ్చెడి మోహన్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామకృష్ణ,సార్వత్రిక విశ్వవిద్యాలయం కోఆర్డినేటర్ డాక్టర్ ఏ శ్రీనివాస్,లయన్ మెతుకు సత్యం,సీనియర్ అకాడమిక్ కౌన్సిలర్ జి పరుశురాం రావు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం

**- మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అన్నారు. వివిధ పార్టీల నుంచి నాయకులు అజీమ్ ఖాన్, అబ్దుల గౌస్, అబ్దుల్ నయీమ్, అబ్దుల్ హకీల్, ఎండి.జావిద్ అలీ, అహ్మద్ బేగ్, ఎండి.హాజీ, తక్వీర్, నితిన్, భాను, ఆసిఫ్, ఇర్ఫాన్, సోను, షారఖాన్, గౌస్ బాయ్, అఖిల్ బాయ్, అహ్మద్ బాయ్, మతీన్, నేహాల్, శాంబజ్, షకీల్, బాబా, ఆసిఫ్, జావిద్, మున్ను బాయ్, రియాజ్ బాయ్ తదితరులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆదివారం మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి



ఆహ్వానించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని అన్నారు. ప్రజలు రానున్న రోజుల్లో ఈ ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కాంగ్రెస్ యువనాయుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు గోపగాని సారయ్య గౌడ్, భూషణవేన సురేష్ గౌడ్, భూతగడ్డ సంపత్, ఎస్కె.అక్బర్ అలీ, తాడూరి శ్రీమాన్, తూముల సుభాష్, సదయ్య మ స్రత్, ఎండి.సర్వర్ పాషా, ఎండి.నజీర్, బొంకూరి అవినాష్, పూదరి చందు, ఎండి.ఖలీం, గంగుల వెంకటేష్, ఎండి.ఫసీ, దేవరకొండ రాజు, ఎండి.అబ్బు, జహీర్, ఎండి.మెరిజ్, హుళఖాన్ పాషా, కాంగ్రెస్నాయకులున్నారు.

# ప్రభుత్వానికి మద్యంపై శ్రద్ధ.... సంక్షేమంపై లేదు

**వీర్నపల్లి, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వానికి మద్యం దుకాణాలు బార్లపై ఉన్న శ్రద్ధ ప్రజా సంక్షేమంపై లేదని భాజపా రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి మాధవి అన్నారు. వీర్నపల్లి మండలంలో ఆదివారం ప్రజ గోస భాజపా భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రధాన కూడళ్ల వద్ద పార్టీ జండా ఆవిష్కరించారు. నియంతృత్వ విధానాన్ని అవలంబిస్తూ మంత్రుల పర్యటనలు చేస్తున్నారని చెప్పారు. ఉద్యోగ సంఘాలపై పెత్తనం చలయిస్తున్నట్లు ఆరోపించారు. మంత్రి కేటీఆర్కు చిత్తశుద్ధి ఉంటే స్వంత నియోజకవర్గంలో గిరిజన బంధు ఇవ్వాలన్నారు. నియోజకవర్గం అభివృద్ధి చేసుకుని బయటి ప్రాంతాలను దత్తత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మోహన్రెడ్డి, ప్రధానకార్యదర్శి గోపి, అసెంబ్లీ అధ్యక్షుడు మల్లారెడ్డి, జిల్లా నాయకులు శ్రీనివాస్, నాగరాజు, రమేష్, పీర్యా, బండారి మహేష్, మండల నాయకులు మల్లేశం, తిరుపతిరెడ్డి, కాజిబాబు, నరేష్, అజయ్, కాజిబాబు పాల్గొన్నారు.



# రాజన్న ఆలయ ధర్మగుండం పున:ప్రారంభం





**వేములవాడ, ప్రభాతవార్త :**ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించే ధర్మగుండాన్ని పున:ప్రారంభించారు. ఆదివారం నాడు ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకరశర్మ ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకు ధర్మగుండంలో వేద పండితులు, అర్చకులు పుణ్యావచనం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ధర్మగుండం నీటితో తొలుత స్వామివారిని అభిషేకించారు. అనంతరం భక్తులకు ధర్మగుండంలో పుణ్యస్నానాలకు అనుమతించారు. కరోనా నేపథ్యంలో మూడు సంవత్సరాల క్రితం ధర్మగుండాన్ని మూసివేశారు. కరోనా తగ్గుముఖం పట్టడంతో ధర్మగుండంలో స్నానాలకు అనుమతించాలని భక్తులు దేవాదాయశాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆలయ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గత కొద్ది రోజుల నుంచి ఆలయ ధర్మగుండాన్ని శుద్ధిచేసి నీటితో నింపారు. ఆదివారం నాడు పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అనుమతినివ్వడంతో సంతోషంతో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు.

## ఘనంగా మల్లికార్జునస్వామి కళ్యాణం

- భారీగా తరలివచ్చిన భక్తజనసందోహం



**చందుర్తి, ప్రభాతవార్త:** చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలోని వెలిసిన శ్రీ మోహినికుంట మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం కార్యక్రమం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారి కళ్యాణాన్ని కన్నుల పండుగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవ వేడుకలో వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి కృపా కటాక్షాల ప్రజలందరిపై ఉండి పాడి పంటలు సమృద్ధిగా పండి ఈ ప్రాంత ప్రజలందరూ చల్లంగా ఉండేలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్, రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగు శ్రీనివాస్, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, నాయకులు పొన్నాల శ్రీనివాస్‌రావు, దప్పుల అశోక్, మ్యాకల ఎల్లయ్య, తిరుపతి, కాసారపు శ్రీనివాస్‌రెడ్డి, పూడూరి జీవన్‌రెడ్డి, దారం చంద్రం, సార శ్రీనివాస్, అజయ్‌రెడ్డి, బొజ్జ రాజయ్య, ఎర్రం శ్రీమన్నారాయణ, ఎదురుగట్ల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప సన్నిధికి అద్దెకు ఆర్టీసి బస్సు



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** అయ్యప్ప స్వామి దర్శనానికి గుంపుగా వెళ్లే భక్తుల కోసం ఆర్టీసి బస్సులను అద్దెకు ఇచ్చే సదుపాయం కల్పిస్తున్నామని ఈ సౌకర్యాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల డిపో మేనేజర్ వెంకటనర్సప్ప కోరారు.ఆదివారం స్థానిక అయ్యప్ప స్వామి ఆలయంలో ఆర్టీసి అద్దె బస్సుల ఫ్లెక్సీని ఏర్పాటు చేసిన తదుపరి ప్రకటన విడుదల చేశారు.అయ్యప్ప స్వామి మాల ధరించిన భక్తులు స్వామి సన్నిధిని దర్శించుకోవడానికి బృందాలుగా పోతున్నారన్నారు.ఇలాంటి భక్తులు ఇప్పటివరకు ప్రైవేట్ ట్రావెల్స్ ను ఆశ్రయించేవారిని ఇప్పుడు ఆర్టీసి సంస్థ జగిత్యాల పరిధిలోని భక్తులకు సౌకర్యంగా అద్దెకు ఆర్టీసి బస్సులను ఇస్తున్నామన్నారు.ఆర్టీసిలో ప్రయాణం సురక్షితంగా ఉంటుందని ఈ సదుపాయాన్ని అయ్యప్పస్వామి భక్తులు సద్వినియోగం చేసుకోవాలని డిఎం వెంకటనర్సప్ప కోరారు.మా ప్రయత్నం సఫలీకృతం అవుతోందని అందుకు నిదర్శనంగా ఆదివారం రోజునే వెల్గటూర్‌ను చెందిన అయ్యప్ప భక్తులు ఆర్టీసి బస్సును అద్దెకు తీసుకున్నారని వీరందరికి అభినందనలు తెలిపారు.ఆయన వెంట వెల్గటూర్ అయ్యప్ప భక్తులతో పాటు ఆర్టీసి సిబ్బంది రమణ, తీర్మాలేష్, వేణుగోపాల్, ఉమాతో పాటు పలువురు ఉన్నారు.

# ఈనెల 5న జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

- మండల కాంగ్రెస్ నాయకులు

**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** టిపిసిసి, డిసిసి, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జ్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూర్ వెంకట్ ఆదేశాల మేరకు ఈనెల 5న రైతాంగ సమస్యల పరిష్కారానికై కరీంనగర్‌లో జరుగు కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయవలసిందిగా మండల కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గూడెపు సారంగపాణి, కనుమల్ల రామకృష్ణ, వంగ రామకృష్ణలు మాట్లాడుతూ రైతాంగ సమస్యలపై ప్రభుత్వం స్పందించనందుకు నిరసనగా ఈనెల 5న కలెక్టరేట్ ముట్టడికి భారీ ఎత్తున ఇల్లందకుంట, జమ్మికుంట, వీణవంక మండలాల కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొమ్మ శ్రీనివాస్, గూడెపు ఓదెలు, మంకు ఐలయ్య, అరెల్లి రమేష్, మేముల సుధాకర్ రెడ్డి, భోగం సాయిరాం, యూత్ కాంగ్రెస్ నాయకులు మారేపల్లి వంశీ, గుండారం సాయికుమార్, ఎన్ఎస్‌యూఐ నాయకులు గంగారపు మహేష్, మధు, రౌతు రాజు తదితరులు పాల్గొన్నారు.



## మండల అధికారులు ఉన్నారా..?ఉంటే స్పందించరే...?

- నెల రోజులు గడుస్తున్న గుంత పూడ్చడం లేదు



**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్-వేగురుపల్లి ప్రధాన రహదారి అయిన మండలంలోని లింగాపూర్ గ్రామ సరిహద్దులో గల లింగేశ్వరస్వామి దేవాలయ సమీపంలో గల ప్రధాన రహదారి కల్వర్ట్‌పై గుంతపడి 35రోజులు గడుస్తున్న సంబంధిత అధికారులు, మండల ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని, సంబంధిత ఆర్ అండ్ బీ, ఎస్సారెస్పీ అధికారులు మండలంలో ఉన్నారా...? ఉంటే ప్రజా సమస్యలపై ఎందుకు స్పందించడం లేదని పలు గ్రామాల వాహనదారులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లింగాపూర్ ప్రధాన రహదారిపై వెళ్లి, లక్ష్మీపూర్, వేగురుపల్లి గ్రామాలతో పాటు సుల్తానాబాద్ మండలం పలు గ్రామాల నుండి మానకొండూర్ వైపు వాహనాలు వెళ్తుంటాయి. కల్వర్ట్‌పై వద్ద గుంత ఏర్పాడ్డక ఇప్పటికే పలు ప్రమాదాలు చోటు చేసుకున్నాయని పలుమార్లు అధికారులకు మండల ప్రజా ప్రతినిధులకు వాహనదారులు తెలిపిన పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇదే ప్రధాన రహదారి వెంట మండల ప్రజాప్రతినిధులు వెళ్తున్న ఈగుంత వారికి కనిపించడం లేదా...? అని విమర్శిస్తున్నారు. ఇప్పటికైన జిల్లా అధికారులు స్పందించి గుంతను పూడ్చివేయాలని పలు గ్రామాల వాహనదారులు కోరుతున్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన కందాల సాయిప్రకాశ్



**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు 7వ తరగతి చదువుతున్న కందాల సాయిప్రకాశ్ కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో గత నెల 30న నిర్వహించిన అథ్లెటిక్ పోటీలో 12 సంవత్సరాల విభాగంలో 600 మీటర్ల రన్నింగ్ పోటీలలో జిల్లా ప్రథమ స్థానం సాధించి, రాష్ట్ర స్థాయిలో డిసెంబర్ 5,6వ తేదీలలో హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగే అథ్లెటిక్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.సాంబయ్య తెలిపారు. రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపిక కాబడిన కందాల సాయిప్రకాశ్‌కు పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్ వేణు స్పోర్ట్స్ డ్రెస్‌ను, కసాటి మల్లయ్య స్పోర్ట్స్ షును అందించి ప్రోత్సహించారు. తమ విద్యార్థి ఈనెల 5,6వ తేదీలలో హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగే అథ్లెటిక్ పోటీలలో విజయం సాధించాలని కోరుకుంటున్నామన్నారు. సాయిప్రకాశ్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.సాంబయ్య, ఉపాధ్యాయులు సిహెచ్ వేణు, జి.పద్మ, కె.శంకర్, జి.వెంకటరాజం, మారుతి ప్రసాద్, ఎమ్ స్వామి, నాగరాజు, ఎమ్.సమ్మిరెడ్డి, జి.అన్నపూర్ణ, కె.మల్లయ్య, పి.ఈటి రాజులు అభినందించారు.

## ప్రైవేటు పాఠశాలలపై విద్యాశాఖ నిర్లక్ష్యం

- జిల్లా స్థాయి సైన్స్‌ఫేర్‌కు అందని సమాచారం

**చొప్పదండి,ప్రభాతవార్త:** మండలపరిధిలోని రుక్మాపూర్ సైనిక్ పాఠశాలలో ఈనెల 3 నుండి 5 వరకు జిల్లాస్థాయి సైన్స్‌ఫేర్ నిర్వహించేందుకు సైనిక్‌పాఠశాలలో ఏర్పాట్లను పూర్తి చేయగా, శనివారం రోజు నుండి సైన్స్ ఫేర్ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో జిల్లాస్థాయిలో నిర్వహించిన ఈ సైన్స్ ఫేర్‌కు నరసభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలకు విద్యాశాఖ నుండి ఎలాంటిసమాచారం లేదనిపలువురు ట్రస్మా నాయకులు కరస్పాండెంట్లు ఆరోపిస్తున్నారు. జిల్లాలో ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాల 55% మంది విద్యార్థులు విద్యానభ్యసిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలలకు సమాచారం లేకపోవడంతో తమవిద్యార్థులు విజ్ఞాన పరంగా నష్టపోవల్సి వస్తుందని పలువురు కరస్పాండెంట్లు ఆవేదన చెందుతున్నారు. కొందరి కరస్పాండెంట్లకు విద్యాశాఖ నుండి కొందరు అధికారులు ఫోన్ చేసి తమ పిల్లలు పాల్గొనలేదని అడుగగా తమకు సమాచారంలేదని తెలిపినట్లు విశ్వసనీయ సమాచారం. విద్యాశాఖ ప్రైవేటు పాఠశాలలను చిన్న చూడడం సరికాదని అధికారులు డబ్బుతో కూడుకున్నటువంటి కార్యక్రమాలైతే తమ విద్యా సంస్థల్ని సంప్రదిస్తున్నారని కొందరు కరస్పాండెంట్లు తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలను ఒకే విధంగా చూడాలని అన్నారు. రుక్మాపూర్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫేర్‌కు సమాచారం అందించాలేదని పలువురు కరస్పాండెంట్లు తెలిపారు. మరోసారి ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు కరస్పాండెంట్ నాయకులు అధికారులను కోరుకున్నారు.

# రైతుల సమస్యలపై కలెక్టరేట్ ఎదుట నిరసన



**రుద్రంగి, ప్రభాతవార్త :**
రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం టిపిసిసి పిలుపు మేరకు రాష్ట్ర ంలోని అన్ని కలెక్టరేట్ కార్యాలయాల ఎదుట రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ఆది శ్రీనివాస్ అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఏకకాలంలో లక్ష రూపాయలు రుణమాఫీ చేయా లని, వడ్లు కొనుగోలు కేంద్రంలో జాప్యం, ధరణి వెబ్‌సైట్ రద్దు తో పాటు తదితర సమస్యలపై రైతుల పక్షాన పోరాటం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌ల ఎదుట నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టే నిరసనలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి.హనుమంత రావు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో ఓబిసి స్టేట్ కన్వీనర్ వంశీ, జక్కు మోహన్, చెలుకల తిరుపతి, గడ్డం శ్రీనివాస రెడ్డి, తూము జలపతి, సామ మోహన్‌రెడ్డి, పల్లి గంగాధర , నారాయణ, లింగారెడ్డి

## తెలుగు వెలుగు జాతీయ పురస్కారాలు అందుకున్న సిరిసిల్ల జిల్లా కవులు



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ప్రముఖ కవులు తెలుగు వెలుగు జాతీయ పురస్కారాలు అందుకున్నారు. వరంగల్ పట్టణానికి చెందిన తెలుగు వెలుగు సాహితీ వేదిక వారు తమ సంస్థ పదవ వారి ్షకోత్సవ వేడుకలను హనుమకొండలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌ల ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన కవి రచయిత వెంగల లక్ష్మణ్, ఆడెపు లక్ష్మణ్, నేరోజు రమేశ్, డాక్టర్ వాసం వేణి పర్శరాంలను సాహిత్య సేవా రంగంలోను దుంపెన రమేశ్‌కు పర్యా వరణ పరిరక్షణ సాహిత్య సేవా రంగంలోను తెలుగు వెలుగు జాతీయ పురస్కారాలు అందించారు. సంస్థ నిర్వాహకులు డా.వలబోజు మోహ న్‌రావు, డా.వంగాల శాంతికృష్ణ ఆచార్య పోలోజు రాజ్ కుమార్ చేతుల మీదుగా పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా వారిని జూకంటి జగన్నాథం, ఎలగొండ రవి, పోరండ్ల మురళీధర్, డా.జనపాల శంకర య్య, ధరణి, ఈడెపు సౌమ్య, అనిత, కట్ల శ్రీనివాస్, బూర దేవానందం, పిట్ల రవి, ముడారి సాయి మహేష్, బారా ధన్‌రాజ్, గుండెల్లి నీలకంఠం, ముడారి సాయి, రవి తదితరులు అభినందించారు.

## శ్రీకాంతాచారికి కొవ్వొత్తులతో నివాళి...

**- అమరుల కుటుంబాలను ఆదుకోలేదని నిరసనగా కేటిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం**




**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
శనివారం రోజున మలిదశ తెలంగాణ ఉద్యమ అమరుడు కాసోజు శ్రీకాంతచారి వర్ధంతి సందర్భంగా మండలంలోని చీకోడు గ్రామంలో బీజేపీ జిల్లా సహాయ కార్యదర్శి బాద నరేష్ ఆధ్వర్యంలో శ్రీకాంతచారి చిత్రపటానికి పూలమాల వేసి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఉద్యమ సమయంలో అమరులైన కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ అందుకు నిరసనగా కేటిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశామని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తెలంగాణా ఉద్యమ అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ నీళ్ళు, నిధులు, నియామకాల కోసం కొట్లాడి సాధించుకున్న తెలంగాణ స్వరాష్ట్రంలో మళ్ళీ కొట్లాడాల్సిన పరిస్థితులు రావడం బాధాకరం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారని పేర్కొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు ఘన సన్మానం



**వేములవాడరూరల్, ప్రభాతవార్త :**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో ఆదివారం పారిశుధ్య కార్మికులను గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామ్‌రెడ్డి మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాకు స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని, కార్మికుల వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## టిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన సన్నాహక సమావేశాలు



**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
ఈ నెల ఏడవ తేదీ రోజున జగిత్యాలలో జరగనున్న బహి రంగ సభ కోసం పార్టీ గ్రామ శాఖల ఆధ్వర్యంలో మం డలంలోని పలు గ్రామాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాటా్లడుతూ జగిత్యాలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు విచ్చేస్తున్న సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివెళ్లి సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ అన్నారు. డిసెంబర్ 22వ తేదీ నుండి జరిగే ఫిజికల్ ఈవెంట్స్‌కు హాజరయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణ శిబిరాన్ని ఆదివారం ఎస్ఐ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడలపై దృష్టిసారించాలన్నారు. పోలీసు కొలువులపై దృష్టిసారించాలన్నారు. గణేష్ అనే కానిస్టేబుల్ పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగులకు దరఖాస్తు చేసుకున్న యువతీ యువకులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు పండ్లను, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలుక అంజిబాబు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్ ఔదార్యం

**- నిరుపేదకు 5 వేల రూపాయల ఆర్థికసాయం, 50 కేజీల బియ్యం అందజేత**



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
గత మూడు సంవత్సరాల క్రితం తల్లిని, ఇటీవల తండ్రిని కోల్పోయి నిరాశ్రయుడైన తంగళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామానికి చెందిన జెగ్గాని అఖిల్‌కు తక్షణ సాయం కింద ఐదు వేల రూపాయలు ఆర్థికా సయం, 50 కేజీల బియ్యం జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు భాస్కర్ అందజేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులను కోలో ్పయి ఉండడానికి ఇల్లు కూడా లేక అనాథగా మిగిలిన అఖిల్ యాదవ్‌ను ఓదార్చి అధైర్యపడవద్దు జిల్లా యాదవ సంఘం తరపున అండగా ఉంటామని జిల్లా యాదవ సంఘం నేతలు భరోసా కల్పించారు. అఖిల్ పరిస్థితిని మంత్రి కేటిఆర్ దృష్టికి తీసుకుపోయి ప్రభుత్వపరంగా ఆదుకునేలా చొరవ తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మిరాల భాస్కర్ యాదవ్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి మందాటి తిరుపతి యాదవ్, యాదవ సంఘం మండల అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్, అంకుసాపూర్ యాదవ సంఘం అధ్యక్షులు జిల్ల కొమురయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి పర్వతాలు యాదవ్ తదితరులు పాల్గొనానరు.

## హత్య కేసులో నిందితుడి అరెస్ట్



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
ఈ నెల 2వ తేదీన తన సొంత అక్కను హత్య చేసిన కేసులో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు రూరల్ సీఐ ఉపేందర్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం నిందితుడిని రూరల్ సర్కిల్ కార్యాలయంలో విలేకరుల ఎదుట ప్రవేశపెట్టి వివరాలు వెల్లడించారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం తంగళపల్లి మండలం పద్మనగర్ గ్రామానికి చెందిన గజవెల్లి శివరామకృష్ణ అలియాస్ రాజు అనే వ్యక్తి జల్సాలకు అలవాటు పడి తాగుడుకు బానిసై ప్రతీసారి తన తల్లిదండ్రులతో గొడవపడుతుండగా తప్పు అని అక్క గాలి కవిత మందలించేది. దీంతో తనపై ద్వేషం పెంచుకున్న నిందితుడు ఈ నెల 2వ తేదీన సాయంత్రం 4.45 గంటల ప్రాంతంలో కవితను కత్తితో విచక్షణారహితంగా పొడిచి హత్య చేశాడు. మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా ఆదివారం నాడు నిందితుడిని అరెస్టు చేసి, అతని వద్ద నుండి కత్తి, టివిఎస్ వాహనాన్ని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో తంగళపల్లి ఎస్ఐ లక్ష్మారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం

**- జాతీయ కళాకారులచే బుర్రకథ పారాయణం**

*లోకేశ్వరం/ ప్రభాతవార్త :*



మండల కేంద్రమైన లోకేశ్వరంలో గ్రామాభివృద్ధి కమిటి సహకారంతో, విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గ్రహ్మంగారి కాలజ్ఞాన రచన, స్వామివారి జీవిత చరిత్రను బుర్రకథ జాతీయ స్థాయి అవార్డు గ్రహీత బృంధంచే భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. వీరబ్రహ్మేంద్రస్వామి బుర్రకథ పారాయణం ఐదు రోజుల కార్యక్రమంలో భాగంగా 3వ రోజు వీరబ్రహ్మేంద్రస్వామి -గోవింద ^మ్మల పెళ్లి ఎదుర్కోళ్లు, వివాహ మహోత్సవం, ముత్యాల తలంబ్రాలు, అప్పగి ంతల కార్యక్రమాలను భాజా భజంత్రీలతో ముత్తైదువుల మంగళ హారతుల నడుమ వైభవోపేతంగా కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దలు, బుర్రకథ జాతీయస్థాయి అవార్డు గ్రహీత ఆర్.ప్రభాకర్ బృంధం మాట్లాడుతూ యావత్ ప్రపంచ ^వ్యాప్తంగా మానవ మనుగడలను దెబ్బతీస్తున్న సాంఘీక దురాచారాలైన బాల్య వివామాలు, కులమత బేదాలు, అంటరానితనాలతో పాటు సెల్‌ఫోన్లు, టీవీ సీరియల్స్, విదేశీ దుస్తులు, వస్తువుల మోజులో పడి హైందవ చీరకట్టు, బొట్టులను మరిచి వావి వరుసలు లేకుండా ఆడవారిపై జరుగుతున్న అత్యాచారాలను రూపుమాపేందుకు అంతరించిపోతున్న భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల కలలకు నిద్రలేపి జీవం పోయాలని, మానవుని దైనందిక జీవితంలో భూత, వర్తమాన, భవిష్యత్ కాలాలలో మానవ జన్మను సార్ధకం చేసుకొనుటకు ఆచరించాల్సిన సామాజిక, నైతిక, ఆర్ధిక, కుటుంబిక బాధ్యతలు, విధి విధానాలు, మానవతా విలువలు, తదితరాలపై ప్రజలకు ముఖ్యంగా యువతీ, యువ కులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ది కమిటి సభ్యులు భూమేష్, శుభాష్ రెడ్డి, విశ్వబ్రాహ్మణ కుల సంఘం పెద్దలు, వంగళ మురళీ, శ్రీను, రవీంద్రచారి, కరెంటు శ్రీను, మహిళలు, యువతీ, యువకులు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఖానాపూర్‌లో మున్సిపల్ సర్వసభ్య సమావేశం

**- సమస్యల పరిష్కార సాధన కోసమే ప్రజాపోరాటం : రాజురా సత్యం**

*ఖానాపూర్/ప్రభాతవార్త :*

ప్రజా సమస్యల పరిష్కార సాధన కోసమే ప్రజాపోరాటం చేయాలని కౌన్సిలర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజురా సత్యం అన్నారు. ఆదివారం రోజు ఖానాపూర్‌లో మున్సిపాలిటి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉన్నతాధికారులు హాజరుకాగా వారి దృష్టికి ప్రజా సమస్యలు తీసుకురావాలని, ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే కౌన్సిలర్లందరూ సమావేశాన్ని బహిష్కరించాలని అన్నారు. ప్రజల సమస్యలైన మున్సిపల్ పరిపాలన వార్డుల్లో ఇప్పటికి నోచుకోని అభివృద్ధి పనులు పట్టణంలో నత్తనడకన సాగుతున్నాయన్నారు. రోడ్డు విస్తరణ పనుల్లో దుమ్మూ దూళీమయమైన రోడ్లు, అక్రమ కట్టడాలు పూర్తిస్థాయిలో మిషన్ భగీరథ పనులు, ఇంటింటికి చేరని నల్ల నీరు, నాణ్యతలేని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు, పందులు, కోతుల వల్ల ప్రతీరోజు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించక కౌన్సిలర్లు వార్డుల్లో తిరగలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారకు. ఈ కార్యక్రమంలో కిశోర్ నాయక్, ఫౌజియా షబ్బీర్‌పాషా, బిజెపి కౌన్సిలర్ నాయిని స్రవంతి, సంతోష్‌లు సమావేశాన్ని బహిష్క రించగా, దానికి టీఆర్ఎస్ కౌన్సిలర్లు పరిమి లత సురేష్, కావలి సంతోష్, కుర్మ శ్రీనివాస్‌లు తామే బహిష్క రించామని అనుకుంటు న్నార న్నారు. ఇక మున్సిపాలిటిపై అన్నివిధాల ప్రజాపోరాటాలకు సిద్దమవుతూన్నమని మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ రాజురా సత్యం, బిజెపి కౌన్సిలర్ నాయిని స్రవంతి సంతోష్‌లు సంయు క్తంగా పత్రికా ప్రకటన ద్వారా మీడియాకు తెలియజేవారు.

## ఈ నెల 8న శ్రీరాంపూర్‌లో అయ్యప్ప స్వాముల మహా సంగమం పడి పూజ

**- అయ్యప్ప స్వాములచే అగ్నిగుండాల ప్రవేశం**

**- గోడ ప్రతులను విడుదల చేసిన జీఎం**

*నస్పూర్, ప్రభాతవార్త:*

ఈ నెల 8న గురువారం శ్రీరాంపూర్ కాలనీలోని ప్రగతి స్టేడియంలో అఖిలా భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ శ్రీరాంపూర్ శాఖ అధ్వర్యంతో లోక కళ్యాణార్థం జిల్లా స్థాయిలో అయ్యప్ప స్వాముల మహా సంగమం, సామూహికంగా మహా మండల పడి పూజ, అయ్యప్ప స్వాముల అగ్ని ప్రవేశం (అగ్ని గుండాలు) కార్యక్రమం వాల్ పోస్టర్‌ను ఆదివారం శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి. సంజీవరెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా జిఎం సంజీవరెడ్డి, ఏబీఏపీ శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షుడు బొడ్డు లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సాదు వీరభద్రస్వామి, ప్రధాన కార్యదర్శి భాస్కరి రాజేశంలు మాట్లాడారు. కేరళకు చెందిన శ్రీ సంజీవ నంభూద్రి గురుస్వామిచే ఈ నెల 8న గురువారం సాయంత్రం 6 గంటలకు అయ్యప్ప స్వామి మహా మండల పడి పూజ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. సాయంత్రం 6 గంటలకు ఆర్కె8 కాలనీలోని విఘ్నేశ్వర ఆలయం నుండి అయ్యప్ప స్వాములు, 108 మంది మహిళా మాతలచే హారతి దీపారా ధనలతో, నగర సంకీర్తనలతో అయ్యప్ప భక్తులచే పేటుతుల్లి నృత్యాలతో అయ్యప్ప, గణపతి, కుమారస్వామిల దేవతల చిత్ర పటాలను ఆర్కే 6 గుడిసెలు, గాంధీనగర్‌ల మీదుగా శ్రీరాంపూర్ కాలనీ ప్రగతి స్టేడియం వరకు శోభాయాత్ర నిర్వహించబడుతుందన్నారు. మధ్యాహ్నం 1 గంటకు అయ్యప్ప స్వాములకు, భక్తులకు భిక్ష (అన్నదానం) కార్యక్రమం ఏర్పాటు చేయనున్నుట్లు తెలిపారు. మంచిర్యాల జిల్లా స్థాయిలో నిర్వహించే అయ్యప్ప స్వామి మహా మండల పడి పూజా కార్యక్రమానికి మంచి ర్యాల, మందమర్రి, బెల్లంపల్లి, ఆసిఫాబాద్, రామక్రిష్ణాపూర్, చెన్నూర్, జైపూర్, లక్షెట్టిపేట, జన్నారం, దండేపల్లి, సిసిసి, కరీంనగర్ జిల్లా మంథని, పెద్దపల్లి, జమ్మికుంట, రామ గుండం, గోదావరిఖని, మహా రాష్ట్ర సిర్వంచ నుండి అయ్యప్ప స్వాములు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీఏపీ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు బజ్జూరి లక్ష్మణ్, వంగ శివకుమార్, కార్యదర్శి సుంకెనపెల్లి రాజేందర్, రెడ్యానాయక్, సురేందర్‌రెడ్డి, పడాల సాయిక్రిష్ణ, హరీష్, శ్రావణ్, బన్నీ, ముల్కల రవిక్రిష్ణ, సిద్దం తిరుపతి, వంశీ, సందీప్, పుట్ట రవి పాల్గొన్నారు.



# నిర్మల్ వార్త



## చిన్నారిని సత్కరించిన బండి సంజయ్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి/ ప్రభాతవార్త :*



5వ రోజు ప్రజాసంగ్రామ యాత్రలో భాగంగా ఆదివారం రోజు చిట్యాలలో నిర్మల్ పట్టణానికి చెందిన శివరామకృష్ణ సోనీ దంపతుల కుమార్తె చిన్నారి బి.శాన్వికని బీజేపీ స్టేట్ చీఫ్, ఎంపీ బండి సంజయ్ సత్క రించారు. భైంసా నుంచి 5వ ప్రజాసంగ్రామ యాత్ర కొనసాగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ ఆదివారం ఉదయం చిట్యాల గ్రామంకు చేరుకోవడం జరిగింది. ఇందులో భాగంగా నిర్మల్ పట్టణానికి చెందిన చిన్నారి అన్ని రంగాల్లో ముందు ఉండడంతో చురుకైన విద్యార్థి కావడంతో ముచ్చటించిన రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చిన్నారిని శాలువతో సత్కరించి దగ్గరకు తీసుకోవడం జరిగింది.


వార్త
విలేకరులు
కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్లలో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

మంచిర్యాల జిల్లా: దండేపల్లి, జైపూర్, భీమారం, వేమనపల్లి, రామక్రిష్ణాపూర్, కాసిపేట, నెన్నెల, భీమిని, తాండూర్
ఆసిఫాబాద్ జిల్లా: ఆసిఫాబాద్ , సిర్పూర్ (యు), రెబ్బెన, లింగాపూర్
నిర్మల్ జిల్లా: మామడ, కడం, బైంసా, కుంటాల, సోన్
ఆదిలాబాద్ జిల్లా: ఉట్నూర్, బేల, గుడిగూడ, తలమడుగు, మావల, బజార్ హత్నూర్

సంప్రదించాల్సిన చిరునామా
జాగు వెంకటరత్నం
రిజనల్ మేనేజర్, వరంగల్
సెల్ : 8008003364, 7780374921
బ్యూరో ఇంఛార్జి
సెల్ : 8886180180

## శివమల్లన్న స్వామి దేవాలయంలో షష్టిబోనాల సందడి

*కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న స్వామి దేవాలయంలో ఆదివారం భక్తి శ్రద్ధలతో షష్టిబోనాలు నిర్వహించారు. రెండో ఆదివారం కావడంతో ఆయా ప్రాంతాల నుండి భక్తులు కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చారు. దీంతో ఆలయ ఆవరణం భక్తులతో సందడి నెలకొంది. ఈ సంవత్సరం కొంత్తగా వచ్చిన పంటను వడిన బోనంగా వండి శివ మల్లన్న స్వామికి సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. క్యూలైన్‌లో వెళ్లి ఆలయంలో శివ మల్లన్న స్వామిని ధర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కుటుంబ సమేతంగా సహపంక్తి భూజనాలు చేశారు. ఆలయ పూజారులు నరహరి శర్మ, సంతోష్ శర్మలు భక్తులచే స్వామివారికి పూజలు చేయించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సూచనల మేరకు ఈస్‌గాం సర్పంచ్ మల్లేష్ గ్రామ పంచాయతీ ద్వారా, మున్సిపల్ కాగజ్‌నగర్ వారి ఆధ్వర్యంలో భక్తులకు మంచినీటి సౌకర్యం కల్పించారు. వైద్య సిబ్బంది మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈస్‌గాం పోలీసుల ఆధ్వర్యంలో పర్యవేక్షణ చేపట్టారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ వేణుగోపాల్ గుప్తా, చైర్మన్ ఇందారపు రాజేశ్వర్‌రావు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## దళితులు ఆర్థికంగా ఎదిగేందుకే దళితబంధు

### .... ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

*కాగజ్‌నగర్,ప్రభాతవార్త :*

దళితులు ఆర్థికంగా ఎదిగేందుకే దళితబంధు పథకాన్ని సీఎం కేసిఆర్ ప్రవేశపెట్టారని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. ఆదివారం కాగజ్‌నగర్ పట్టణంలోని తిరందాజ్ టాకీస్ సమీపంలో, వెంకటరమణ టాకీస్ ముందు దళిత బంధు ద్వారా ఏర్పాటు చేసిన దళిత బంధు యూనిట్ షాపులను ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మాట్లాడుతూ భారతదేశ చరిత్రలోనే మొట్ట మొదటి సారిగా దళితులు ఆర్థికంగా ఎదగాలని తెలం గాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ దళితబంధుపథకం అమలుకు శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ పథకానికి ఎలాంటి వడ్డీ, సబ్సీడి లేదని మరల తిరిగి చెల్లించవల్సిన అవసరం లేని విధంగా ఈ పథకాన్ని రూపకల్పన చేశారని అన్నారు. దళితులు పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా లబ్ది పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ రవీందర్, కౌన్సిలర్లు బంక శివ, సునిల్, కీర్త శ్రీను, మెప్మా పీడీ మోతిరాం, నాయకులు ఈర్ల సునిల్, నక్క లింగయ్య, లక్ష్మణ్, మురళి, సురేష్, శ్రీకాంత్, రాజేష్, సదయ్య, తదితరులు పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాలో కౌన్సిలర్లు, టీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీకాంతచారి వర్ధంతి

*ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :*

తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతచారి 13వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని పోతులూరి వీరబ్రహ్మంద్రస్వామి ఆలయ ఆవరణలో శ్రీకాంతచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ఒండిపై పెట్రోల పోసుకుని ప్రాణత్యాగం చేసిన వ్యక్తి అని కొనియాడారు. అతని ఆశయాలు రాష్ట్రంలో కొనసాగడం లేదని రాష్ట్ర ప్రభుత్వం ఆయనను పూర్తిగా మర్చి పోయిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు సురేష్‌చారి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భాస్కర్, అశోక్, రాష్ట్ర కార్యదర్శి వేణుగోపాల్, నాయకులు సదాశివ్, రాధాకృష్ణ, పాల్గొన్నారు.



## ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి

*కెరమెరి,ప్రభాతవార్త :*

18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.రాజేశం అన్నారు. ఆదివారం కెరమెరి మండలంలోని ధనోరా గ్రామంలో గ్రామస్థులకు నిర్వహించిన ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో పేరు నమోద ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్థులు తమ గ్రామానికి మినీ అంగన్‌వాడీ కేంద్రం మంజూరు చేయాలని విన్నవించారు. స్పందించిన జాయింట్ కలెక్టర్ త్వరలో మినీ అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మడావి చిలుక కేశవ్, హెచ్ఎస్ సెవంత, పెసా మొబలైజర్ భరత్, ఐటిడిఏ పీటిసి మొబలైజర్ సిడాం ధర్మ, బీఎల్వో సురేష్, రాజు, నాయకులు, స్థానికులు ఉన్నారు.



## వికలాంగులకు స్వెటర్‌ల పంపిణి

*కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :*

ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా శ్రీ మిత్ర సేవా సమితి ఆధ్వర్యంలో చైతన్య వికలాంగుల సంఘం, మదర్ థెరిసా వికలాంగుల సంఘం వికలాంగులకు స్వెటర్‌లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ వికలాంగుల దినోత్సవం సందర్భంగా స్వెటర్లు పంపిణి చేయడం మావంతుగా కృషిచేశామని ఇక ముందు కూడా మా సేవా సమితి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ మిత్ర సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకరి తిరుపతి, గౌరవ అధ్యక్షులు విద్యాసాగర్‌రావు, యోగేష్, గ్రూపు సభ్యులు ప్రభాకర్, ముంజం బాబురావు, దేవాజి, రామకృష్ణ, సుమన్, శ్రీనివాస్, పొన్న స్రవంతి, సంధ్య, సవిత, శ్రీలత, పాల్గొన్నారు.



# కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## నాగోబా ఆలయ ప్రారంభోత్సవం పోస్టర్ల విడుదల

*జైనూర్,ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఆదివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు మెస్రం వంశీయులతో కలిసి నాగోబా ఆలయ ప్రారంభోత్సవ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు మాట్లాడుతూ ఈనెల 18న ఇంద్రవెల్లి మండలం కెస్లాపూర్‌లో గల మెస్రం వంశీయుల ఆరాధ్య దైవం నాగోబా దేవుని విగ్రహ పున:స్థాపన, ఆలయ ప్రారంభోత్సవం ఉంటుందన్నారు. ఇందులో భాగంగా ఈనెల 12 నుండి 18వ తేదీ వరకు ప్రతీ రోజు అధ్యాత్మీక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెస్లాపూర్ మెస్రం కటోడాలు కొసెరావు, హన్మంత్‌రావు, మెస్రం వంశస్థులు శేఖర్, ఆనంద్‌రావు, నాగోరావు, తుకారాం, బోజ్జుపటేల్, అంబాజిరావు, మోతిరాం,విశ్వనాథ్, తదితరులు ఉన్నారు.



## ట్రాక్టర్ బోల్తాపడి మహిళ మృతి

### -భర్త, కుమారుడికి తీవ్రగాయాలు

*మానకొండూర్, ప్రభాతవార్త :*

మానకొండూర్ మండలం లింగాపూర్ గ్రామంలో ట్రాక్టర్ బోల్తాపడ్డ సంఘటనలో తాళ్ల లక్ష్మి అనే మహిళ(32)మృతిచెందగా, మృతురాలి భర్త రాజయ్య, కుమారుడు నరసింహాకు తీవ్రగాయాలై పరిస్థితి విషమించినట్లు మానకొండూర్ సీఐ రాజ్‌కుమార్ ఆదివారం తెలిపారు. సీఐ రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం లింగాపూర్ గ్రామానికి చెందిన తాళ్ల రాజయ్య తన భార్య లక్ష్మి, కుమారుడు నరసింహాలతో కలిసి తన ట్రాక్టర్‌పై తన వ్యవసాయ పొలం వద్దకు నారుమడి దున్నేందుకు కుటుంబ సభ్యులతో కలిసి రాజయ్య డ్రైవింగ్ చేసుకుంటూ వెళ్తున్నారు. గ్రామసరిహద్దులోని తోటకుంటపల్లె వద్ద గల డిపిఎం6 కెనాల్‌లో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడడంతో లక్ష్మి మీద ట్రాక్టర్ పడడంతో లక్ష్మి అక్కడికక్కడే మృతి చెందగా, లక్ష్మి భర్త రాజయ్య, కుమారుడు నరసింహాలకు చేతులు విరిగి తీవ్రగాయాలతో బయటపడ్డారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని తీవ్రగాయాలైన ఇద్దరినీ 108వాహనం ద్వారా కరీంనగర్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. మృతి చెందిన లక్ష్మిని కెనాల్‌లో నుండి శవాన్ని గ్రామస్తుల సహకారంతో బయటకు తీయించి పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించినట్లు సీఐ తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. రాజయ్యకు పదేళ్ల క్రితమే రెండవ వివాహంగా తిమ్మాపూర్ కు చెందిన లక్ష్మితో వివాహం జరిగింది. రాజయ్యకు మొదటి భ్యార్య అనారోగ్యంతో 11ఏళ్ల క్రితమే మృతి చెందింది. మొదటి భార్యకు ఇద్దరు కూతుళ్లు, రెండవ భార్యకు కుమారుడు ఉన్నారు. లక్ష్మి మృతిచెందిన సంఘటన విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యుల రోదనలు పలువురుని కంటతడి పెట్టించాయి.

## సూపర్ మార్కెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

*ములుగు, డిసెంబర్ 4, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా కేంద్రంలో తెలంగాణ సూపర్ స్టోర్‌ను ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, బానోత్ జైల్ సింగ్ లు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం మాజీ మండల పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్, టిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి ముదుతనపెల్లి మోహన్ గౌడ్, గడ్డమీది భాస్కర్, భూక్య అమర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# రామంజపూర్‌లో శ్రీ వినాయక ఇండస్ట్రీస్ ప్రారంభం

### మిల్లును ప్రారంభించిన అసోసియేషన్ అధ్యక్షులు

### రైస్ మిల్ పారిశ్రామిక రంగంలో అభివృద్ధి చెందాలి

### జిల్లా అధ్యక్షులు కాట్రగడ్డ సతీష్ కుమార్, గౌరవ అధ్యక్షులు బాదం ప్రవీణ్, ఎంపిపీ బుర్ర రజిత సమ్మయ్య, సర్పంచ్ రాజిరెడ్డి

*వెంకటాపూర్, డిసెంబర్ 4, (ప్రభాతవార్త) :*

రైస్ మిల్లు యజమానులు పారిశ్రామిక రంగంలో ఎదిగి అటు ప్రభుత్వానికి ఇటు రైతులకు సేవలందించాలని రైస్ మిల్లు అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు కాట్రగడ్డ సతీష్ కుమార్, గౌరవ అధ్యక్షులు బాదం ప్రవీణ్‌లు అన్నారు. వెంకటాపూర్ మండలంలోని రామంజపూర్ గ్రామంలో నివాయక రైస్ మిల్లును ఎంపిపీ బుర్ర రజిత సమ్మయ్య, సర్పంచ్ తుమ్మేటి రాజిరెడ్డిలతో కలిసి ఆదివారం ప్రారంభించారు. మిల్లులో పూజారులు పూజలు నిర్వహించిన అనంతరం మొదట రిబ్బన్ కట్ చేసి, మిల్లులోని మోటర్లను ఆన్ చేసి, వడ్లను బియ్యంగా మార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యంను సిఎంఆర్ ద్వారా నాణ్యమైన బియ్యం తయారు చేసి ప్రభుత్వానికి సరఫరా చేయాలని తెలిపారు. నూతనంగా నిర్మించి ప్రారంభం చేసిన మిల్లు అభివృద్ధి పథంలో ముందుకు పోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ ఫీల్డ్ ఆఫీసర్ ప్రసాద్, రైస్ మిల్లు అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షునితో పాటు ప్రధానకార్యదర్శి గోపు వాసుదేవ రెడ్డి, కోశాధికారి ఆరె విజేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రేపాల సత్యనారాయణ, సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్, రజాక్, వి.ఎస్ రెడ్డి, వెంకటేశ్వర్ రావు, విలెందర్, ఉపాధ్యక్షులు నల్లబెల్లి దేవేందర్ రావు, జయశంకర్ జిల్లా అధ్యక్షులు కోరె రవి, ప్రధానకార్యదర్శి పెండెం రేపాల్, ఉపసర్పంచ్ రాజీరు, ఫర్ఫెక్ట్ కంపెనీ డీలర్ కళ్యాణ చక్రవర్తి, కన్ స్ట్రక్షన్ ఇంచార్జీ ఎండి అజ్జు భాయ్, లైన్ ఇన్ స్పెక్టర్ సమ్మిరెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఫ్రెండ్లీ పోలీస్‌కు అర్ధం చెబుతున్న ఎస్సై

### కౌన్సిలింగ్ ద్వారా ప్రజలకు అవగాహన

### శాంతి భద్రతల పరిరక్షణలో తనదైన మార్కు

*వెంకటాపూర్, డిసెంబర్ 4, (ప్రభాతవార్త) :*

ములుగు జిల్లాలో గత మూడు నెలల క్రితం విధుల్లో చేరిన వెంకటాపూర్ ఎస్సై ఎస్.కె తాజోద్దీన్ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణలో తనకంటూ ఓ మార్కు సాధిస్తున్నారు. నిత్యం ప్రజలతో మమేకమవుతూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన నినాదం ఫ్రెండ్లీ పోలీస్ కు అర్థం చెబుతు న్నారు. వివిధ కారణాల వలన గొడవలు పడి పోలీస్ స్టేషన్‌కు వస్తున్న వారికి తనదైన శైలిలో అవగాహన కల్పిస్తున్నారు. ప్రధానంగా భార్య భర్తల పంచాయతీ, తండ్రి కొడుకుల పంచాయతీ, చట్టానికి లోబడి తన పరిధిలోని గెట్టు పంచాయతీలు, భూముల పంచాయతీ విషయంలో వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ గొడవలకు పోవద్దని సూచిస్తున్నారు. భూములకు సంబంధించిన గొడవలు ఏమైనా ఉంటే గొడవలు పెట్టుకోకుండా సంబంధిత శాఖ ద్వారా పరిష్కరించుకోవాలని, లేనట్లైతే కోర్టులో పరిష్కరించుకోవాలని పేర్కొంటున్నారు. సమస్య ఏదైనా శాంతియుతంగా పరిష్కరించుకోవాలని, ప్రశాంత జీవనం గడపాలని వారికి తెలియజేస్తున్నారు. యువజన సంఘాలను, విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రతి ఒక్కరు మంచి మార్గంలో నడువాలని కోరుతున్నారు. వెంకటాపూర్ మండలంలోని అన్ని వర్గాల ప్రజలతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. తన పోలీస్ స్టేషన్ పరిధిలోని సిబ్బందితో సమన్వయంగా వ్యవహరిస్తూ శాంతి భద్రతలను పరిరక్షిస్తూ మండల ప్రజల సేవలో నిమగ్నమయ్యారు.



# పార్లమెంట్ సమావేశాల్లో గిరిజన యూనివర్శిటీ బిల్లు ప్రవేశపెట్టాలి

### మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్

*ములుగు, డిసెంబర్ 4, (ప్రభాతవార్త) :*

ఈ నెల 7వ తేదీ నుండి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ములుగు గిరిజన యూనివర్శిటీ బిల్లు ప్రవేశపెట్టాలని మహబూబాబాద్ మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో సిపిఐ (ఎంఎల్) మాజీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ అధ్యక్షతన, ప్రజా సంఘాల జేఏసి చైర్మన్ ముంజాల బిక్షపతి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 వ తేదీ లోపు బిల్లు ప్రవేశపెట్టకపోతే 12 వ తేదీ నుండి ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ప్రజా సంఘాల జేఏసి చైర్మన్ ముంజాల బిక్షపతి మాట్లాడుతూ ఈ నెల 12 వ తేదీన అఖిల పక్షం జేఏసీ కమిటీ ఎన్నిక ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం, ములుగు జిల్లా కోసం ఏ విధంగా ఉద్యమాలు నిర్వహించినామో అదే స్ఫూర్తితో గిరిజన యూనివర్శిటీ సాధన కోసం ఉద్యమం ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు. గిరిజన యూనివర్శిటీ బిల్లు ప్రవేశపెట్టకపోతే ములుగులో ఉద్యమం కొనసాగిస్తామని అన్నారు. జాగృతి ములుగు జిల్లా అధ్యక్షులు డా. పోరిక రవీందర్ మాట్లాడుతూ గిరిజన యూనివర్శిటీ ఏర్పాటులో కేంద్ర ప్రభుత్వం జాప్యం చేయరాదని తెలిపారు. బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బొట్ల కార్తీక్ మాట్లాడుతూ గిరిజన యూనివర్శిటీ కోసం ముందుండి పోరాడతామని అన్నారు. సర్పంచు ఫోరం ములుగు జిల్లా నాయకులు అహ్మద్ పాషా మాట్లాడుతూ గిరిజన యూనివర్శిటీ కోసం తామంతా ఏ త్యాగాలకైనా సిద్దమని పేర్కొన్నారు. వైఎస్సార్ జిల్లా యూత్ అధ్యక్షులు అన్న తిరుపతి మాట్లాడుతూ యూనివర్శిటీ కోసం జెండాలు, ఎజెండాలు పక్కన పెట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో నంగారా భేరి నాయకులు రాహుల్ నాయక్, రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు పల్లె స్వామి, కొమురయ్య, నాంపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ములుగులో నేటి ర్యాలీని విజయవంతం చేయాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ

*వెంకటాపూర్, డిసెంబర్ 4, (ప్రభాతవార్త) :*

రైతులకు గుదిబండగా మారిన ధరణి పోర్టల్ రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో ఈ నెల 5వ తేదీన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జరిగే ర్యాలీ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని వెంకటాపూర్ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు రైతులకు పట్టా పాసు బుక్కులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న ధరణి పోర్టల్ వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఉదయం 10 గంటలకు ఎడ్ల బండ్లతో, ట్రాక్టర్లతో భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు సూర్యనారాయణ తెలిపారు. ఈ ర్యాలీ కార్యక్రమానికి ములుగు ఎమ్మెల్యే సీతక్క, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లెల కుమార స్వామి, టిపిసిసి సభ్యులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి హాజరవుతున్నారని ఆయన పేర్కొన్నారు. వెంకటాపూర్ మండలం నుండి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాళ్లు, యూత్ నాయకులు, కార్యకర్తలు, సీతక్క అభిమానులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సూర్యనారాయణ కోరారు.



# సూపర్ మార్కెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

### ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్

*ములుగు, డిసెంబర్ 4, (ప్రభాతవార్త) :*

ములుగు జిల్లా కేంద్రంలో తెలంగాణ సూపర్ స్టోర్‌ను ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, బానోత్ జైల్ సింగ్ లు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం మాజీ మండల పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్, టిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి ముడుతనపెల్లి మోహన్ గౌడ్, గడ్డమీది భాస్కర్, భూక్య అమర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# కెజిబివిల్లో నియామకాలకు ధరఖాస్తులు

*గూడూరు/గంగారం, డిసెంబర్ 4, (ప్రభాతవార్త)*

గూడూరు, గంగారం మండలాల్లో నిర్వహిస్తున్న కస్తూర్బా గిరిజన బాలికల గురుకులాల్లో తాత్కాలిక ప్రాతిపదికన స్కావెంజర్లు, అసిస్టెంట్ కుక్‌ల ఉద్యోగాలకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎమ్పీఓ శ్రీదేవి తెలిపారు. గూడూరు మండలంలోని బ్రాహ్మణపల్లిలో నిర్వహిస్తున్న కస్తూర్బా విద్యాలయంలో స్వీపర్/స్కావెంజర్ పోస్టుకు (ఒకటి), గంగారం కెజిబివిలో ఒక స్కావెంజర్‌తో పాటు ముగ్గురు అసిస్టెంట్ కుక్‌ల నియామకాలకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

# క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే సీతక్క

*ములుగు, డిసెంబర్ 4, (ప్రభాతవార్త) :*

ములుగు మండలంలోని మల్లంపల్లిలో ఆదివారం జరిగిన మినీ క్రిస్మస్ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు నల్లెల కుమార స్వామి, మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకుతోట చంద్రమౌళి, ఫిషర్ మెన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోల్కొండ రవి, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, శ్యాం రావు, రాము, రాజిరెడ్డి, వెంకన్న, అనిల్ రెడ్డి, శ్రీకాంత్, ఐలయ్య, నరేందర్, కుమార్, సాంబయ్య, షైడి, బబ్రి, రమణాకర్, లక్ష్మణ్, శ్రీనివాస్, మహేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# చిగురుమామిడి టీఆర్ఎస్ పార్టీలో పెరుగుతున్న వర్గాలు ?

## కార్యకర్తల్ని పట్టించుకునే రియల్ నాయకుడు ఎవరు ?

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండల టీఆర్ఎస్ పార్టీలో పెరుగుతున్న వర్గపోరు వలన నాయకులు, కార్యకర్తల్లో అయోమయం నెలకొంది. ఓ వర్గం వారు ఓ కార్యక్రమం చేస్తే, ఇంకో వర్గం దాన్ని సవాల్‌గా తీసుకొని వారి నేతృత్వంలో మరో కార్యక్రమాన్ని నిర్వహించి పబ్లిక్‌ను ఆయోమయంలో పడేస్తున్నారు. మొన్నటి మునుగోడు విజయోత్సవ సంబరాలు రెండు వర్గాలు వేర్వరుగా సంబరాలు చేసుకున్నారు. సోషల్ మీడియాలో కూడా ఒక వర్గం వారు మరొక వర్గం మీద విమర్శల విసుర్లు ఎమ్మెల్యే వరకు వెళ్ళి రెండు వర్గాలను కూడా మందలించినట్లు తెలిసింది. ప్లెక్సీల్లో కూడా తమ వర్గం నాయకుడి ఫోటో లేదంటూ వాట్సప్‌లలో చర్చలు కూడా ఘాటుగానే చేసుకుంటున్నారు. గత పది రోజుల కిందట జరిగిన కెప్టెన్ లక్ష్మికాంతారావ్ జన్మదిన వేడుకలు కూడా వేర్వేరుగా జరుపుకున్న సంధర్భం మండల ప్రజలందరికి తెలిసిందే. పార్టీలో ఇలాంటి పనులు ఇలానే కొనసాగితే వర్గ పోరు హెచ్చుమీరితే పార్టీకి



డ్యామేజీ తప్పదని పార్టీ సీనియర్ శ్రేణులు, అభిమానులు అంటున్నారు. ఈ వర్గాల సయోధ్యకు ఎమ్మెల్యే కూడా సుముఖంగా లేనట్లు తెలుస్తుంది. నిన్నటి జనరల్ బాడీ సమావేశానికి కూడా వర్గపోరు రుద్దినట్లు గుస గుసలు వినబడుతున్నాయి. ఒక్క సర్పంచ్ గానీ, ఎంపిటీసీ సభ్యుడు గానీ హాజరు కాకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుత్తున్నాయి. ఇప్పటి వరకైతే మండల టీఆర్ఎస్ పార్టీలో క్లియర్‌గా రెండు వర్గాలను సదరు నాయకులు పెంచి పోషిస్తున్నట్లు కనిపిస్తుంది, వినిపిస్తుంది. ఏ వర్గం వారు ఆ వర్గానికి సంబంధించిన వారి బాగోగులు మాత్రమే పట్టించకుంటున్నారని, మిగిలిన ఆ వర్గం ఈ వర్గంలో లేనివారి, కానివారి పరిస్థితి ఏమిటని, తమకు దిక్కెవరని ప్రశ్నిస్తున్నారు. వర్గాల్లో టార్గెట్ల పర్వం కూడా మొదలైంది. అసలు చిగురుమామిడి మండల టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను పట్టించుకునే రియల్ నాయకుడు ఎవరు అని కార్యకర్తలు ప్రవ్నిస్తున్నారు. మరో నూతన నాయకుడు ఎవరైనా రాబోతున్నారా పార్టీని గాడిలో పెట్టడానికి అని చర్చించుకుంటున్నారు.



# నియోజకవర్గంలోని రోడ్ల మరమ్మత్తుకు నిధులు మంజూరు

**- అభివృద్ధి ప్రధాత డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్**

**- జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు**

*మరిపెడ, డిసెంబర్ 04, ప్రభాతవార్త:*

డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధి ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తోనే సాధ్యమని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర్అండ్‌బి అతిధి గృహంలో ఆయన మాట్లాడుతూ డోర్నకల్ నుండి మహబూబాబాద్‌కు 9/0, 23/2 అర్అండ్‌బి రోడ్డుకు 6.95 లక్షల నిధులు, మహబూబాబాద్ నుండి ఎల్లంపేటకు 12/6, 23/3 రోడ్డుకు 5.32 లక్షలు, గిరిపురం నుండి రాంపురం రోడ్డుకు 7/6, 9/750 1.39 లక్షలు, గొల్లచర్ల నుండి ముల్కలపల్లి 0/0, 2/2, 2/8, 11/6 రోడ్డుకు 4.40 లక్షలు, రేపోని నుండి వయా దాట్ల మీదుగా జూలుబాగుల బిడబ్ల్యూ రోడ్డు వరకు 6.3 కిలోమీటర్ల రోడ్డుకు 2.35



లక్షలు, ఉప్పరిగూడెం నుండి బలపాల 1/6, 6/4 రోడ్డుకు 97 లక్షలు, కుమ్మరికుంట్ల నుండి బీరిశెట్టిగూడెం వరకు ఒక కిలోమీటరు రోడ్డుకు 92 లక్షలు, కుమ్మరికుంట్ల నుండి మహబూబాబాద్ పట్టణానికి 7 కిలోమీటర్ల రోడ్డు వరకు 88 లక్షలు, బిడబ్ల్యూ రోడ్డు కొమ్ములవంచ నుండి మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి 4.2 కిలోమీటర్లు 1 కోటి 9 లక్షలు, కురవి నుండి ఇల్లందు క్రాస్ రోడ్డు 8.9 కిలోమీటర్ల రోడ్డుకు 19147744, అప్రోచ్ రోడ్డు నుండి సంకీస 3 కిలోమీటర్ల రోడ్డు వరకు 9054253, అయ్యగారిపల్లి నుండి మన్నెగూడెం వరకు 10 కిలోమీటర్ల రోడ్డుకు 10519080, పెద్ద తండ నుండి మొగిలిచర్ల వరకు 0/915, 6/0 రోడ్డుకు 13218767, మరిపెడ 3 కిలోమీటర్ల రోడ్డుకు 6037020, చిలుకూరు రోడ్డు నుండి వెన్నారం రోడ్డు వరకు 9/950 కిలోమీటర్లకు 15168683, గిరిపురం నుండి రాంపురం రోడ్డుకు 6/4, చింతపల్లి నుండి బాల్నె ధర్మారం 3/4, 3/9 కిలోమీటర్లు, కుమ్మరికుంట్ల నుండి నర్సింహులపేట వయా గున్నెపెల్లి గ్యామా తండ రోడ్డు వరకు 2 కిలోమీటర్ల రోడ్డుకు మొత్తం 7 కోట్ల యాభై లక్షల రూపాయలు నిధులు మంజూ రైనాయి. ఈ పనులు త్వరలో ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. వీరి వెంట పద్మశాలి మండలాధ్యక్షులు శ్రీనివాస్, వెంకన్న, లతీఫ్, పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఇళ్లు పంపిణీ

వీర్నపల్లి, ప్రభాతవార్త:



డబుల్‌బెడ్రూంల పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేసినట్లు తెరాస జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సర్పంచి గొర్రె కరుణ అన్నారు. వీర్నపల్లి మండలం గర్జనపల్లిలో లబ్ధిదారులకు మంజూరైన రెండు పడకల ఇళ్ల నిర్మాణానికి ఆదివారం భూమిపూజ చేశారు. అనంతరం ఎన్నారై రాధారపు సత్యం సమకూర్చిన 16 డప్పులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ హేమ, తెరాస మండలాధ్యక్షుడు రాజిరెడ్డి, నాయకులు రవి, శ్రీనివాస్, రంజిత్, నలిమెటి చంద్రం, మల్లేశం, ఆనందం, భాస్కర్, తిరుపతి, సుధీర్, తిరుపతిరెడ్డి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో కలెక్టర్ పూజలు

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ సందర్శించారు. ఆదివారం పెద్దవాగు సమీపంలో వెలసిన అయ్యప్ప ఆలయంలో కలెక్టర్ అయ్యప్ప మాల ధరించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకుడు నాగేశ్వర్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి ప్రవచనాలు చదివి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు మల్లేష్, కిషన్,విశాల్, ఆశీష్, తదితరులు ఉన్నారు.

### రోశయ్య సేవలను

# కొనియాడిన ఆర్యవైశ్యులు

**- ఘనంగా ప్రధమ వర్ధంతి వేడుకలు**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 04, ప్రభాతవార్త:*



ఆర్యవైశ్య కుటుంబంలో జన్మించి రాజకీయంగా అంచెలంచెలుగా ఎదిగి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, తమిళనాడు రాష్ట్రానికి గవర్నర్‌గా ఎంతో సేవలు అందించిన గొప్ప వ్యక్తి కొణిజేటి రోశయ్య మన మధ్య లేకపోవటం ఆర్యవైశ్యులకు తీరని లోటని జిల్లా అధ్యక్షులు నాళ్ల లక్ష్మీనర్సింహారావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ప్రధమ వర్ధంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు దుప్పట్లు, అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దుప్పట్ల పంపిణీ దాత వేమిశెట్టి కిషోర్ కుమార్, మండలాధ్యక్షులు బోనగిరి గిరిధర్ గుప్తా, పట్టణాధ్యక్షులు ఇమ్మడి కృష్ణుడు, యువజన సంఘం అధ్యక్షులు రవికుమార్, సంఘ నాయకులు బోనగిరి ప్రసాద్, కిరణ్ కుమార్, జంగాల సదాశివుడు, కొత్త సోమన్న, గెల్లా మురళి, సోమ శ్రీనివాస్, ఇమ్మడి రవి, యువజన సంఘ కోశాధికారి నాళ్ల వేణు, తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ వ్యవస్థ రద్దుకై ముట్టడి

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి**

*కురవి, డిసెంబర్ 04, ప్రభాతవార్త:*



కేంద్ర ప్రభుత్వానికి కీలుబొమ్మగా వ్యవహరించే గవర్నర్ వ్యవస్థ రద్దు చేయాలని ఈ నెల 7న రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగబద్ధ సంస్థగా వ్యవహరించే గవర్నర్ వ్యవస్థను ప్రతిపక్ష పార్టీల పాలన సాగిస్తున్న రాష్ట్రాలలో బిజెపి నాయకులుగా వ్యవహరిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపరిచే విధంగా చేస్తున్నారన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని ఆయన డిమాండు చేశారు. గవర్నర్లు రాజ్యాంగ విలువలను పెంపొందించే విధంగా ఆయా ప్రతిపక్ష పాలనలో ఉన్న రాష్ట్రాలలో బిజెపి అధికారాన్ని చెలాయిస్తూ రాజ్యాంగ పదవిని దుర్వినియోగపరుస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కర్నం రాజన్న, సారయ్య, రమేష్, సత్యం, నాగేశ్వరరావు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యు రాష్ట్ర కమిటీ సభ్యునిగా దేవేందర్

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 04, ప్రభాతవార్త:*

ఇటీవల పిడిఎస్‌యు రాష్ట్ర 22వ మహాసభలను నిజామాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకోగా మహబూబాబాద్ ప్రాంతానికి చెందిని బానోత్ దేవేందర్‌తో పాటు, హరీష్‌లను రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దేవేం దర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలపై ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులపై స్పందిస్తూ ఉద్యమాలు చేపడతామన్నారు. విద్యార్థులు, యువత ఉద్యమానికి శక్తి ఎంతో అవసరమని కోరారు.

# సిబిఐ విచారణపై స్పందించిన మంత్రి గంగుల



**కరీంనగర్,ప్రభాతవార్త:** సిబిఐ విచారణపై రాష్ట్ర బీసీ సంక్షేమ,పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ స్పందించారు.ఆదివారం కరీంనగర్ పట్టణంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొని,అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సిబిఐ విచారణ అంశంపై కూడా స్పందించారు.ఇటీవల శ్రీనివాస్ (నకిలీ సిబిఐ) అనే వ్యక్తిని,సిబిఐ అధికారులు ఢిల్లీలో అరెస్ట్ చేశారని,తెలుగు రాష్ట్రల్లో ఈ వ్యక్తి బాగా సుపరిచితుడని అన్నారు.శ్రీనివాస్ కాపు సంఘంలో యాక్టివ్‌గా పనిచేసేవాడని,ఒక సందర్భంలో అతనితో దిగిన ఫోటో ఆధారంగా సిబిఐ అధికారులు నోటీసులు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.సిబిఐ అధికారులు అడిగిన ప్రశ్నలకు సమాధానలు చెప్పానని,20 నిమిషాలు ప్రశ్నించినట్లు వెల్లడించారు.శ్రీనివాస్ అనే వ్యక్తితో ఎలాంటి పనులు చేపించుకోలేదని స్పష్టం చేశారు.ఏదైన పనులు ఉంటే నేరుగా ఉన్నత అధికారులతో మాట్లాడుతానని,మద్యవర్తులతో మాట్లాడాల్సిన పని తనకు లేదని,మంత్రి స్పష్టం చేశారు.బాధ్యతయుతమైన పదవిలో ఉండి ఎవరిని కలవాల్సిన అవసరం కూడా లేదని తెలిపారు.

# భద్రతా ఏర్పాట్లు కట్టు దిట్టంగా ఉండాలి

- ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలి
- ప్రభుత్వ శాఖలు బాధ్యతాయుతంగా పని చేయాలి
- విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలి
- ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ శాఖల అధికారులకు పాసులు సకాలంలో అందజేయాలి
- అంబులెన్స్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అందుబాటులో ఉండాలి
- ప్రోటోకాల్ సిట్టింగ్ అరేంజ్మెంట్ రెవెన్యూ అధికారులు చూడాలి
- సిఎం పర్యటన విజయవంతం చేయాలి
- మంత్రి తన్నీరు హరీష్ రావు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఈనెల 7న సిఎం కెసిఆర్ పర్యటన జగిత్యాల పట్టణ పర్యటనను విజయవంతం చేయాలని మంత్రి తన్నీరు హరీష్ రావు అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో మంత్రులు తన్నీరు హరీష్‌రావు,కొప్పుల ఈశ్వర్,జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ దావ వసంత,స్థానిక శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్,జిల్లా కలెక్టర్ జి.రవి,ఎస్పీ సింధూశర్మలతో పర్యటన ఏర్పాట్లపై ప్రభుత్వ శాఖల అధికారులతో ఆదివారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగ్ హాల్ నందు సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి తన్నీరు హరీష్‌రావు మాట్లాడుతూ





సిఎం పర్యటన ప్రభుత్వ శాఖలు తమకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తించాలని అన్నారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు.ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.సిఎం పర్యటన పూర్తి అయ్యే వరకూ విధ్యుత్ అంతరాయం లేకుండా ట్రాన్స్ కో అధికారులు చూడాలన్నారు.కార్యక్రమంకు హాజరయ్యే ప్రజాప్రతినిధులకు సంబంధిత శాఖల జిల్లా అధికారులకు సకాలంలో పాస్‌లు అందజేయాలని సూచించారు.అలాగే అగ్నిమాపక శాఖ,అగ్నిమాపక శకటాలను సిద్ధంగా ఉంచాలన్నారు.సిఎం పర్యటనకు అంబులెన్స్‌ను వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అందుబాటులో ఉంచాలని అన్నారు.ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఆరెంజ్మెంట్‌లు రెవెన్యూ అధికారులు చూడాలన్నారు.సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రావణి,డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్,జిల్లా అదనపు కలెక్టర్లు మంద మకరంద్,బిఎస్ లత,ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.అంతకుముందు మంత్రులు తన్నీరు హరీష్‌రావు,కొప్పుల ఈశ్వర్,గంగుల కమలాకర్‌లు మోతె సభస్థలాన్ని పరిశీలించి బహిరంగ సభ ఏర్పాట్లును పరిశీలించారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి





- నాణ్యత ప్రమాణాలు పాటించాలి - ప్రతిరోజు అధికారులు పర్యవేక్షించాలి
- నిర్మాణాలను నాణ్యత లోపాలుంటే సంబంధిత వ్యక్తులపై చర్యలు
- జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయడంతో పాటు,నాణ్యత ప్రమాణాలతో నిర్మాణాలు చేపట్టాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులలో భాగంగా ఆదివారం బైపాస్ రోడ్‌లో జరుగుతున్న పనులను పరిశీలించిన కలెక్టర్ జి.రవి, మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్, వీరి వెంట అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత,లోకల్ బాడీస్ మంద మకరంద్, డిఈ రాజేశ్వర్,కౌన్సిలర్స్ వల్లెపు రేణుకమోగిలి,గుగ్గిల్ల హరీష్, క్యాదాసు నవీన్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్లకు నగదు రహిత వైద్యసేవలు అందించాలి

- జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** పెన్షనర్లకు ఆరోగ్య కార్డులపై నగదు రహిత వైద్యసేవలు అందించాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావుకు తమ అసోసియేషన్ తరపునక వినతిపత్రం సమర్పించామని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ తెలిపారు.ఆదివారం జిల్లా టీఎన్జీవో భవన్ సమావేశ మందిరంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు.కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉద్యోగులకు, పెన్షనర్లకు, జర్నలిస్టులకు వైద్యం నగదు రహితంగా అందించాల్సి ఉండగా, ప్రభుత్వ ఆదేశాలు పాటించడం లేదన్నారు. సిఎం కెసిఆర్ పర్యటన సందర్భంగా జగిత్యాల వచ్చిన ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావుకు సమస్యలు వివరించగా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహా అధ్యక్షుడు పిసి హన్మంత్‌రెడ్డి, రఘుపతి, ఉపాధ్యాక్షులు వి.ప్రకాష్, ఎండి యాకూబ్, అశోక్‌రావు, నాయకులు కరుణ, సత్యనారాయణ, ఉప్పుగళ్ల మురళీధర్, పబ్బా శివానందం, రాజ్‌మోహన్, లక్ష్మినారాయణ, బి.రాజేశ్వర్, దేవేంధర్, మనోహర్‌రావు, రాజమల్లయ్య, హన్మండ్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈనాటి పిల్లలే రేపటి వక్తలు

- జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్‌రావు



**చొప్పదండి ప్రభాతవార్త:** జవహర్‌లాల్ నెహ్రూ సైన్సు గణిత పర్యావరణ ప్రదర్శనలో భాగంగా ఆదివారం మద్యాహ్నం పిల్లలకు సుస్థిర భవిష్యత్తు కొరకు విజ్ఞాన శాస్త్ర ఆవిష్కరణలు అనే అంశంపై సైన్స్ సెమినార్ నిర్వహించారు. దీనిలో పాల్గొని జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్‌రావు మాట్లాడుతూ ఈనాటి పిల్లలే రేపటివక్తలు అని అన్నారు. విజ్ఞానం వ్యక్తిలోంచి వెలికితీసే మాద్యమం ఒక సేమినారు అని పేర్కొన్నారు. పిల్లలందరూ సైన్సు పండగలో ఉత్సంగా పాల్గోనేందుకు ఇలాంటివి ఎన్నో దోహద పడుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార అంబటి రజిత, మండల విద్యాధికారులు ఎ. వేణు, ఎంమదుసుధనాచారి, శ్రీనివాస్ రెడ్డి, అకాడమిక్ కో ఆర్డినేటర్ కె.ఎస్. అనంతచార్య, అరుణ్, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు దాదాపు 50 మంది పాల్గోన్నారు.

# సమీకృత మార్కెట్ల నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలి

- రోడ్ల మీద అమ్మకాలు జరగకుండా చర్యలు చేపట్టాలి
- మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:** సమీకృత మార్కెట్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమం,పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అధికారులను ఆదేశించారు.ఆదివారం నగరంలోని కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ ఎదురుగా నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ నిర్మాణ పనులను కలెక్టర్ ఆర్.వి.కర్ణన్,నగర మేయర్ వై.సునీల్ రావుతో కలసి మంత్రి గంగుల కమలాకర్ పరిశీలించారు.పనుల పురోగతిని వివరాలను మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ మార్చి 31 లోగా నగర వ్యాప్తంగా నిర్మిస్తున్న నాలుగు సమీకృత వెజ్,నాన్ వెజ్ మార్కెట్లను ప్రజలకు అందుబాటులో తేవాలని అధికారులకు సూచించారు.సమీకృత మార్కెట్ల ఏర్పాటుతో ట్రాఫిక్ ఇబ్బందులు తీరడంతో పాటు,ప్రజలకు అన్ని రకాల మార్కెట్లు ఒకే దగ్గర అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు.కరీంనగర్ ప్రజల సౌకర్యార్థం 40 కోట్లతో నగరానికి నాలుగు వైపులా సమీకృత మార్కెట్లు అన్ని రకాల హంగులతో నిర్మిస్తున్నామని పేర్కొన్నారు.ప్రజలకు నాణ్యమైన పరిశుభ్రమైన వాతవరణంలో ఆహార పదార్థాలు అందించేందుకు బల్దియా సమీకృత మార్కెట్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని అన్నారు.మార్కెట్‌కు వచ్చే ప్రజలకు సౌకర్యార్థం విశాలమైన పార్కింగ్ సౌకర్యంతో పాటు మంచినీటి వసతులు కల్పిస్తున్నామని అన్నారు. నగరవ్యాప్తంగా రోడ్ల మీద 3వేల మంది వ్యాపారాలు నిర్వహిస్తున్నారని,వారందరికీ సమీకృత మార్కెట్లలో అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈఈ మసూద్, మున్సిపల్ అధికారులు,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

